

వల్లెపు మౌనిష - 594 (ఆదర్శ పాఠశాల, కోడూరు)

పి.ధనుశ్రీ - 591 (వివేకానంద మున్సిపల్ హైస్కూల్, మదనపల్లె)

జి.పినిహాస్ -590 (జడ్పీ స్కూల్, రాజంపేట)

కీర్తన - 590 (చింబకూరు హైస్కూల్, రామసముద్రం)

మణిదీప్ - 589 (పాటూరు హైస్కూల్, నందలూరు)

అతికారి పల్లవి - 594 జడ్పీహైస్కూల్,సిద్దవటం

'పది'లో బాలికలదే పైచేయి

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరిసిన ఆణిముత్యాలు
- జిల్లాలో 77.61 శాతం ఉత్తీర్ణత

రాయచోటిటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆణిముత్యాలు రాష్ట్ర స్థాయిలో మెరిశారు. బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జిల్లాలోని విద్యార్థులు 77.61 శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో బాలురు 73.26 శాతం, బాలికలు 81.96 శాతంతో పైచేయిగా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో 20వ స్థానానికి చేరింది. జిల్లా వ్యాప్తంగా 10,875 మంది బాలురు, 10,080 మంది బాలికలతో కలిసి 21,755 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో బాలురు 7,967 మంది, బాలికలు 8,917 మందితో కలిపి 16,884 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రాజంపేట భాష్యం పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం.ప్రియజోష్ని 598 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించారు. అలాగే పీలేరులోని వీఎస్ఎన్ పాఠశాలకు చెందిన పి.వెన్నెల స్నేహిత 598 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించింది. అత్యధిక శాతం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు నుంచి రాష్ట్రస్థాయిలో మెరిశారు. వీరబల్లి మండలం పెద్దివీడు రెడ్డివారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మేఘన 595 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో రెండో స్థానంలో నిలిచింది. అదే పాఠశాలకు చెందిన చెన్నూరు లలిత 589, భూమారపు శివరంజని 582 మార్కులు సాధించడం పట్ల విద్యార్థులను, ఉపాధ్యాయులను డీఈవో సుబ్రమణ్యం, డీవైఈవో శివప్రకాశ్‌రెడ్డి అభినందించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 10 మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో రాష్ట్రస్థాయితో పాటు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. మదనపల్లె నీరుగుట్టువల్లి వివేకానంద హైస్కూల్‌కు చెందిన పూజారి ధనుశ్రీ 591, పీలేరులోని ఎన్‌జేపీఏపీబీసీడబ్ల్యుఆర్ స్కూల్ (బాలికలు) పాఠశాలకు చెందిన గండ్లూరు అక్షయ 590, రామసముద్రం మండలం చింబకూరు హైస్కూల్‌కు చెందిన ఉప్పలపాటి కీర్తన 590, రాజంపేట మండలం బోయన పల్లి ఎస్‌జేఎస్ఎన్‌జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన గర్లపాటి పినిహాస్ 590, వీరబల్లి మండలం పెద్దివీడు రెడ్డివారిపల్లె హైస్కూల్‌కు చెందిన చెన్నూరు లలిత 589, తంబళ్లపల్లి మండలం ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన గుండ్లపల్లె నవీన్‌కుమార్‌రెడ్డి 589, నందలూరు మండలం పాటూరు హైస్కూల్‌కు చెందిన తురక మణిదీప్ 589, ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లెకు చెందిన కస్సా శ్రామిత 589, టి.సుండుపల్లె మండలం రాయవరం హైస్కూల్‌కు చెందిన షేక్ ఆఫియా 588 మార్కులతో జిల్లాలో టాప్ టెన్ ర్యాంకుల్లో నిలిచారు. అలాగే ఓపెన్ స్కూల్స్ పదవ తరగతి ఫలితాల్లో 723 మందికి గానూ 207 మంది ఉత్తీర్ణత సాధించగా ఓపెన్ ఇంటర్‌లో 1987 మందికి గానూ 936 మంది ఉత్తీర్ణత సాధించి ఓపెన్ స్కూల్ ఫలితాల్లో పదవ తరగతిలో అన్నమయ్య జిల్లా 11వ స్థానం, ఇంటర్మీడియట్‌లో 12వ స్థానంలో నిలిచారు. అలాగే పదవ తరగతి ఫలితాల్లో రాయచోటిలోని శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన సాయి వర్షిత్ 597 మార్కులు, వెంకట కౌశిక్ 596 మార్కులు, కె.మమత 593, జి.అప్సాఅంజుమ్ 593, ఎం.లోహిత 592, రోషన్ శ్రీవత్స 592 మార్కులు సాధించడం పట్ల కలెక్టర్ చామకూరి శ్రీధర్ విద్యార్థులను అభినందించారు. అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పటి నుంచి 2023 సంవత్సరంలో 72.26 శాతం ఉత్తీర్ణత రాగా 2024 సంవత్సరంలో 86.69 శాతం, 2025 శాతం 81.14 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సుబ్రమణ్యం, అదనపు విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి, ఓపెన్ స్కూల్స్ జిల్లా కో-ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజులు తెలియజేశారు.



ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర రెండవ ర్యాంకు (595) సాధించిన మేఘనను అభినందిస్తున్న డీవైఈవో శివప్రకాశ్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం



ఎం.ప్రియజోష్ని - 598 (రాజంపేట)

పి.వెన్నెల స్నేహిత - 598 (పీలేరు)

ఎస్.అనూఖీ -597 (పీలేరు)

ఎ.తేజస్విని -597 (పీలేరు)

ఆర్.సన్‌సితరెడ్డి -597 (మదనపల్లె)



మనోజ్ఞ -596 (మదనపల్లె)

కె.బృంద -596 (మదనపల్లె)

సత్తా చాటిన 'రాజు' విద్యార్థిని రెడ్డి రాహిత్య

రాజంపేటటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రాజంపేటకు చెందిన ఇరువూరి రెడ్డిరాహిత్య అనే విద్యార్థిని 596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించినట్లు రాజు విద్యాసంస్థల కరస్పాండెంట్ చమర్తి లోకేష్‌రాజు, సీఈవో రఘురామరాజు, ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డిలు తెలిపారు. అదేవిధంగా రాజు పాఠశాలకు చెందిన నాగకార్తీక్, జి.నిహారిక అనే విద్యార్థులు 595 మార్కులు సాధించారు. ఇరువూరి రెడ్డి రాహిత్య తండ్రి వెంకటరెడ్డి పాత్రికేయునిగా, తల్లి గృహిణిగా పనిచేస్తున్నారు. నాగ కార్తీక్ తల్లిదండ్రులు సుజాత, శేషకుమార్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. నిహారిక తండ్రి రాజశేఖర్‌రాజు ఎల్ఐసీ ఏజెంటుగా, తల్లి గృహిణిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా రెడ్డి రాహిత్యను రాజు విద్యాసంస్థల సీఈవో రఘురామరాజు, ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డిలు శాలువా కప్పి అభినందించారు.



ఇరువూరి రెడ్డి రాహిత్యను అభినందిస్తున్న రాజు విద్యాసంస్థల కరస్పాండెంట్ లోకేష్‌రాజు

పది ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం



టాపర్స్‌తో ఏజీఎం రమణయ్య

సీకేదిన్నె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి ఫలితాల్లో కడప శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఏజీఎం రమణయ్య తెలిపారు. 597 మార్కులతో కె.సాయివర్షిత్ ప్రథమస్థానంలో నిలువగా 596 మార్కులతో హర్షన్‌కార్తికేయ, దయానందరెడ్డి, గాయత్రిదేవి, వంశీ.. 595 మార్కులతో యాఫియా, యశస్విని ప్రతిభ చూపారన్నారు. 595కు పైగా 13 మంది, 590కి పైగా 102 మంది, 585కి పైగా 217 మంది, 580కి పైగా 343 మంది, 575కు పైగా 463 మంది, 550కి పైగా 977 మంది, 500కు పైగా 1712 మంది మార్కులు సాధించారన్నారు. ఉపాధ్యాయులు పటిష్ఠమైన ప్రణాళికతో ఉత్తమవిద్యకు కావాల్సిన ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు చైతన్య డైరెక్టర్స్ సీమ, నాగేంద్ర సూచనలు, సలహాలు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఇంతటి విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



597 మార్కులు సాధించిన సాయివర్షిత్‌ను అభినందిస్తున్న కలెక్టర్ శ్రీధర్, ఏజీఎం రమణయ్య, ఆర్ఐ భాస్కర్

కడప నారాయణ విద్యార్థుల హవా



టాపర్స్‌ను అభినందిస్తున్న స్కూల్స్ ఏజీఎం శ్రీనివాసులు, కళాశాల డీన్ చంద్రకిషోర్‌రెడ్డి తదితరులు

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 23: పదో తరగతి ఫలితాలలో కడప ఎన్జీఓ కాలనీ నారాయణ ఒలంపియాడ్ మరియు సీఓ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఏజీఎం శ్రీనివాసులు తెలిపారు. ఆర్.సుచరిత 596, షేక్ మహమ్మద్ ఇర్ఫాన్ 595, ఎ.నిహారిక 594, వై.జయమధుమిత 593, జి.త్రిపద 592, ఎం.భవ్యశ్రీ 591 మార్కులు సాధించారన్నారు. 590కి పైన జిల్లాలో 28 మంది, 580పైన 121 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. కళాశాల డీన్ హరిచంద్ర కిషోర్‌రెడ్డి, ప్రిన్సిపల్ షరీఫ్, కోఆర్డినేటర్ సంపత్, ఏఓ భార్గవ్‌రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

టెన్త్ ఫెయిల్ కావడంతో
ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య



సి.విష్ణువర్ధన్ (ఫైల్‌ఫోటో)

గుర్రంకొండ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ కావడంతో ఓ విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం గుర్రంకొండ మండలం మర్రిపాడులో జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. మర్రిపాడు ఇందిరమ్మ కాలనీలో అద్దె ఇంటిలో నివాసం ఉంటూ కూలి పనులతో జీవనం సాగించే సి.మోహన్, రెడ్డెమ్మ దంపతులకు కుమారుడు సి.విష్ణువర్ధన్ (16), కుమార్తె ఉన్నారు. వీరి కుమారుడు గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యాడు. సప్లిమెంటరీ పరీక్షలు రాసినా పాస్ కాలేదు. ఈ క్రమంలో విష్ణువర్ధన్ ఇంటి వద్దనే చదువుకొంటూ ఈ ఏడాది మరోసారి పదో తరగతి పరీక్షలు రాశాడు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన టెన్త్ ఫలితాల్లో మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యాడు. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన విష్ణువర్ధన్ ఇంటిలో తల్లిదండ్రులు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకున్నాడు. అనంతరం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు ఇంటిలో ఫ్యానుకు వేలాడుతున్న విష్ణువర్ధన్‌ను వాల్మీకిపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధురామచంద్రుడు తెలిపారు.

వేసవి సెలవులు.. కారాదు.. విషాదాంతం

● ఈతకు వెళ్లే చిన్నారులను ఓ కంట కనిపెట్టాలి : ఉపాధ్యాయులు ● ఈతలో మెలకువలు నేర్పించాలి : నిపుణులు

పీలేరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవులు అంటే పిల్లలు, యువతకు ఠక్కున గుర్తుకు వచ్చేది స్విమ్మింగ్. ఈతకు వెళ్లాలంటే వారికి ఎక్కడ లేని సరదా. అందునా సూర్యుడు భగభగమండుతున్న కారణంగా వాతావరణం నిప్పుల కుంపటిలా మారుతోంది. ఎండ వేడి నుంచి తప్పించుకోవడానికి, తోటి వారితో సరదాగా గడపడానికి చిన్నారుల దగ్గర నుంచి వృద్ధుల వరకు నీటి వనరుల వద్దకు ఈత కోసం పరుగులు తీస్తుంటారు.

సరదాగా గడపాలన్న ఆతృతలో నీటి వనరుల లోతు, ప్రమాదాలు గుర్తించడం లేదు. ఈత బాగా వస్తే సమస్య లేదు. ఈత రాకపోతేనే ప్రమాదం. సరదాగా కాస్త లోతుగా వెళదామని, సాహసం చేద్దామని అనుకుంటారు. కానీ పొంచి ఉన్న ముప్పును పట్టించుకోరు. దీంతో ప్రతి ఏడాది వేసవి సెలవుల్లో చాలామంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అంతులేని కడుపు కోత, తోటి వారిని జీవితాంతం వెంటాడే విషాద జ్ఞాపకాలు మిగుల్చుతున్నారు. అయితే చిన్నారులు, విద్యార్థులను ఈతకు వెళ్లకుండా ఆపలేని పరిస్థితులు నెలకొన్నాయని, అందుకని వారితో ఈత గురించిన మెలకువలు, పాటించాల్సిన జాగ్రత్తలను చర్చించడం మేలు అని చాలా మంది నిపుణులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు.

తల్లిదండ్రులే ఈతకు తీసుకెళ్లడం మేలు



చాలా సందర్భాల్లో పిల్లలు పెద్దవాళ్లకు చెప్పకుండానే ఈతకు వెళ్లిపోతుంటారు. ప్రమాదం జరిగిన తరువాత బాధపడే బదులు ప్రమాదాలు నివారించుకోవడం మేలు. ఎటువంటి చోట ఈతకు వెళ్లాలి, ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి, ఎటువంటి మెలకువలు పాటించాలి అన్న విషయాలను పెద్దవాళ్లు పిల్లలకు నేర్పాలి. పెద్దవాళ్లు తమ పనులను పక్కనపెట్టి వేసవి సెలవుల్లో పిల్లలకు ఈత నేర్పిస్తే వారి ఎదుగుదలకూ మంచిది.

- మాధవి, పీలేరు



పీలేరులోని ఏపీఐఐసీ లేఔట్-2 దగ్గర బావిలో ఈత ఆడుతున్న యువకులు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● బావుల్లో ఈతకు వెళుతుంటే ముందుగా బావి చుట్టూ ఉన్న పైభాగాన్ని గమనించాలి. ముళ్లపొదలు, బావి లోపల విష సర్పాలు ఉండే ప్రమాదం ఉంటుందని గ్రహించాలి.

● బావి లోపల ఇబ్బంది జరిగితే పైకి చేరుకునేందుకు బావి మెట్లు సరిగ్గా ఉన్నాయో లేదో గమనించాలి.

● టైరు, ట్యూబులు, బూరలు, వెదురు కర్రలు, సొరకాయ బూరలు, ఆయిల్ క్యాన్లు, తేలియాడే కర్రలు, స్విమ్మింగ్ ట్యూబులు తదితర వాటిల్లో పిల్లల బరువును బట్టి ఒక దానిని ఎంపిక చేసుకోవాలి. ఈతకు వాడే సాధనం, కట్టే తాళ్లను కచ్చితంగా ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి.

● అందరూ నీళ్లలో ఉండకుండా కనీసం ముగ్గురైనా బయట ఉండి నీటిలో ఉన్న వారిని నిశితంగా గమనిస్తూ ఉండాలి.

● ఈత నేర్చుకుంటున్న పిల్లల నడుము, భుజాలు పైకి వచ్చేలా పొడవైన తాడు కట్టి గట్టుపై ఉన్న వారికి మరొకరికి తాడు గట్టిగా పట్టుకోమని సూచించాలి.

● ఈత ఆడే సమయంలో నీళ్లలో ఉన్న మరొకరిని పట్టుకోరాదని, ఒకరినొకరు ముంచుకునే ఆటలు ఆడుకోరాదని హెచ్చరించాలి.

● ఈత నేర్చుకునే వారు భయంతో ఇతరుల మెడ గట్టిగా పట్టుకునే ప్రమాదం లేకుండా చూడాలి.

● అనుకోని ప్రమాదం జరిగితే వెంటనే పిల్లలను బోర్లా పడుకుని వీపుపై గట్టిగా చేతితో కొడుతూ దగ్గు వచ్చేలా చూడాలి. కాసేపటి తరువాత వెల్లకిలా పడుకోబెట్టి తల పక్కకు పెట్టి పొట్టపై ఒత్తుతూ మధ్యలో ఛాతీపై ఒత్తిడి చేయాలి. నీళ్లు తాగించకుండా చేతులు, కాళ్లు రుద్ది శరీరంలో వేడి పుట్టించాలి. గాలి పీల్చుకునే వరకు ప్రయత్నం చేయాలి.

● నైలాన్ దుస్తులు మాత్రమే ధరించి ఈతకు వెళ్లేలా చూడాలి. ఆడపిల్లలు అయితే లోదుస్తులు బిగుతుగా ఉండేలా, పైదుస్తులు వదులుగా ఉండేలా చూడాలి.

● ఈత ఆడి వచ్చిన వెంటనే మంచి నీటితో తప్పనిసరిగా స్నానం చేసేలా చూడాలి. లేకుంటే పలు చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రవాహం ఎక్కువగా ఉండే నీటిలో ఈత నేర్చుకోవడం, ఈత కొట్టడం ప్రమాదకరమని నేర్పాలి.

● పై నుంచి దూకడం వల్ల లోపలున్న రాళ్లు, చెట్లు, తీగలు, బురద ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి తొలిసారి ఈతకు వెళ్లినప్పుడు ఆ ప్రాంతం గురించి తెలిసిన వారి సలహా తీసుకోవాలి. నీళ్లలో రెండుసార్లు కిందికి పైకి రావడం చూస్తే వెంటనే కాపాడాలి.

● ఐదు అడుగుల కంటే ఎక్కువ లోతు ఉన్న నీళ్లలో ఈత ఆడాలంటే పెద్దల సమక్షంలో వెళ్లాలని పిల్లలకు నేర్పాలి.

● పట్టణీకరణ పెరిగిపోయిన నేపథ్యంలో చెరువులు, కుంటల్లో ఉన్న మట్టి కోసం జేసీబీలతో పెద్దపెద్ద గుంతలు తీసేస్తున్నారు. అటువంటి చోటుకు వెళ్లకుండా ఉంటేనే మంచిదని చెప్పాలి. నీటి వనరుల వద్ద సెల్ఫీలు, సరదా ఫొటోల కోసం ప్రయత్నం చేయరాదని నేర్పాలి.

కొత్త ప్రదేశాల్లోని నీటి వనరుల్లో ఈతకు వెళ్లకూడదు



బాగా తెలిసిన ప్రదేశాలు లేదా ఇతరులు వినియోగించుకుంటున్న బావులు, కుంటల్లోనే ఈతకు వెళ్లాలి. కొత్త ప్రదేశాల్లోకి వెళ్లకూడదు. అందునా పీలేరు పరిసర ప్రాంతాల్లోని అనేక చెరువులు, కుంటల లోతు తెలుసుకోవడం చాలా కష్టం. ఒక మోస్తరుగా ప్రవహించే నదులు, కాలువలు, చిన్న చిన్న కుంటలు, చెక్‌డ్యాంలలో ఈతకు వెళితే ఎటువంటి ప్రమాదాలు బారిన పడకుండా ఉండవచ్చు. సెలవులు కాబట్టి పిల్లలు ఎక్కడకు వెళుతున్నారో పెద్దవాళ్లు గమనిస్తూ ఉండాలి. ఈత బాగా వచ్చే వరకు పెద్దలు విధిగా పర్యవేక్షణ చేయాలి.

- మస్తాన్ సాహెబ్, పీలేరు అగ్నిమాపక అధికారి

నక్కలకుంట ఆక్రమణపై సంయుక్త సర్వే



నక్కలకుంట విస్తీర్ణంపై సర్వే నిర్వహిస్తున్న ఇరిగేషన్ ఏఈఈ, రెవెన్యూ, సర్వే సిబ్బంది, ఆక్రమణకు గురైన కుంటప్రాంతం

మదనపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం బసినికొండ పంచాయతీలోని నక్కలకుంట ఆక్రమణపై నీటి పారుదలశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. బసినికొండ సర్వేనెంబర్-685లోని నక్కలకుంటను సరిహద్దులోని కొందరు వ్యక్తులు ఆక్రమించి లేఅవుట్ వేసి అమ్మేశారని స్థానికంగా ఉన్న వై.వెంకటరమణనాయుడు నీటిపారుదలశాఖ అధికారులు రెండుసార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఇరిగేషన్ డీఈ కె.దయరమణప్రసాద్ సర్వే చేయాలంటూ స్థానిక తహసీల్దార్ ధనంజయులుకు లేఖ రాశారు. దీంతో బుధవారం నీటి పారుదల శాఖ ఏఈ రాజేంద్రప్రసాద్, బసినికొండ వీఆర్వో విజ్ఞాన్, గ్రామ సర్వేయర్ రాందాస్ రోవర్‌తో సర్వే నిర్వహించి సరిహద్దులు గుర్తించారు. సర్వే నెంబర్-703 పార్ట్‌లో పట్టా భూమిని ఇటీవల ప్లాట్లు వేసి విక్రయించారు. ఈ ప్లాట్లకు వెనుకవైపున నక్కలకుంట విస్తరించింది. ప్రైవేటు స్థలాలకు ఆనుకుని ఉన్న నక్కలకుంట ఆక్రమణకు గురైనట్లు సర్వే అధికారులు గుర్తించారు. తూర్పు నుంచి పడమర వైపునకు రోవర్‌తో సర్వే చేసి సరిహద్దులు గుర్తించారు. ఇందులో ప్రైవేటు కంపెనీ షోరూం నిర్మాణం కొంత కుంట పోరంబోకులోకి వచ్చినట్లు గుర్తించారు. మూడు ప్లాట్లకు సంబంధిన స్థలాలు కూడా కుంటలోకి ప్రవేశించినట్లు గుర్తించారు. మదనపల్లె-పుంగనూరు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ భూమి విలువైనది కావడంతో వివాదానికి కారణమైంది. ఫిర్యాదుల నేపథ్యంలో ఇదివరకే అక్రమ నిర్మాణాల ప్రహరీలను కూల్చివేయగా, మిగిలిన వాటిపైన తాజాగా సర్వే నిర్వహించారు. అయితే నక్కలకుంట ఏ మేరకు, ఎంత విస్తీర్ణంలో ఆక్రమణకు గురైందో నిర్ణయించి తహసీల్దార్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

రాజీవ్ కాలనీలో కార్డెన్ సెర్చ్



ప్రజలకు సూచనలిస్తున్న సీఐ లక్ష్మన్న

ములకలచెరువు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి సమీపంలోని రాజీవ్ కాలనీలో బుధవారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ములకలచెరువు, బి.కొత్తకోట సీఐలు లక్ష్మన్న, జీవన్ గంగాధర్‌బాబు, ములకలచెరువు, తంబళ్లపల్లె, పెద్దతిప్పసముద్రం ఎస్‌ఐలు నరసింహుడు, లోకేశ్‌రెడ్డి, హరిహరప్రసాద్ తమ సిబ్బందితో ప్రతి ఇంట్లో ఉదయం 5.30 గంటల సమయంలో సోదాలు చేశారు. 20 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలను సీజ్ చేశారు.

కూలిన కల్వర్టు.. రాకపోకలకు ఇబ్బందులు



కూలిపోయిన కల్వర్టును చూస్తున్న గ్రామస్థులు

ములకలచెరువు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బురకాయల కోట నుంచి బి.కొత్తకోట మండలం గట్టుకు వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టు బుధవారం తెల్లవారు జామున ఒకపక్క కూలిపోయింది. మిగిలినది పడిపోతే 13 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. తిమ్మిరెడ్డిగారిపల్లె సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బురకాయల కోట పెద్దచెరువు నుంచి మద్దినాయనిపల్లె చెరువులోకి నీరు వెళ్లే ఏరుపై కల్వర్టు నిర్మించారు. బుధవారం హఠాత్తుగా ఈ కల్వర్టు ఓ వైపు కూలిపోయింది. ఈ మార్గంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే బస్సులు, ములకలచెరువుకు టమోటాలు తీసుకొచ్చే వాహనాలు, ఆటోలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. కూలిపోగా మిగిలిన కల్వర్టుపై రాకపోకలు కొనసాగితే అది కూడా కూలిపోవడం ఖాయం. మొత్తం కల్వర్టు కూలిపోతే ఈ మార్గంలోని 13 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి కల్వర్టు పూర్తి స్థాయిలో కూలిపోకముందే మరమ్మతులు చేయాలని కోరారు.

వేటగాళ్ల ఉచ్చుల కోసం ప్రత్యేక తనిఖీలు : సబ్ డీఎఫ్‌వో



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌డీఎఫ్‌వో శ్రీనివాసులు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె అటవీ సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు రేంజ్‌లలోని అడవుల్లో వేటగాళ్లు వేసే ఉచ్చులను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక సబ్ డీఎఫ్‌వో కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న వేటగాళ్ల ఉచ్చులో చిరుత చిక్కుకుని మృతి చెందడం దురదృష్టకర సంఘటన అన్నారు. నాలుగు రేంజ్‌ల పరిధిలో అడవి లోపల, బయట కుంటలు, వాగుల వద్ద ఉచ్చులు, వేటకు ఉపయోగించే సామగ్రి కోసం వెతుకుతున్నామన్నారు. డిసెంబరు నెలాఖరు నుంచి అడవులకు నిప్పు పెట్టే అవకాశం ఉందని గుర్తించి సబ్ డివిజన్‌లోని 50 గ్రామాల్లో 200 వరకు కళాజాతా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అడవులు తగలబెట్టడం వలన వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్నాయని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వన్యప్రాణులు ఉచ్చులో పడితే వాటిని రక్షించేందుకు తగిన పరికరాలు, వలలు, ట్రాంక్విలైజర్లను మదనపల్లెలో సిద్ధంగా ఉంచాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వన్యప్రాణులపై దాడులు చేయరాదన్నారు. పొన్నేటిపాళెం వద్ద చిరుత మృతిపై ఇంకా దర్యాప్తు చేస్తున్నామన్నారు. వన్యప్రాణుల దాడుల్లో ఆవులు, దూడలు, మేకలు మృతి చెందితే డిపార్ట్‌మెంట్ తరపున నష్టపరిహారం ఇప్పిస్తామన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లె రేంజర్ జి.జె.ప్రసాదరావు, డీఆర్‌వో మదనమోహన్, ఎఫ్‌ఎస్‌వోలు పాల్గొన్నారు.

విద్యార్థినికి అసభ్యకర మెసేజ్‌లు

● ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

వీరబల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన ఓ విద్యార్థినికి అదే పాఠశాలలో పని చేసే గణిత ఉపాధ్యాయుడు పలు అసభ్యకర మెసేజ్‌లు పంపడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వీరబల్లి పోలీసులు తెలిపారు. ఈ విషయమై డీఈవో, ఎంఈవోతో పాటు వీరబల్లి పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థిని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఏఎస్‌ఐ గోపీ, పోలీసులు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎంను, పలువురు ఉపాధ్యాయులను విచారించారు. అనంతరం గ్రామానికి వెళ్లి విద్యార్థినితో పాటు వారి తల్లిదండ్రులను కూడా విచారించారు. ఈ మేరకు ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమై ఎంఈవో కృష్ణయ్యను వివరణ కోరగా సంఘటన జరిగిన విషయం వాస్తవమేనని, ఉన్నతాధికారులకు ఈ విషయం తెలిపామని, ఉపాధ్యాయుడిపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఉగ్రవాద దాడి హేయమైన చర్య

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో చోటు చేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కశ్మీర్ అందాలను చూసేందుకు దేశంలో పలు ప్రాంతాల నుంచి వెళ్లిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ ఈ దుశ్చర్యపై మంత్రి దిగ్ర్భాంతి, విచారం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించాలన్నారు. ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం క్షమించరానిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

పార్టీల అభిప్రాయాలు కీలకం

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకమని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలో ఓటర్ల సవరణ-2025 పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, వివిధ రకాల ఫారాలు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డీఆర్‌వో మధుసూదన్‌రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో గత సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు, సంబంధిత చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు కొన్ని ప్రదేశాల్లో అవసరమని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా నూతనంగా జరిగే ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా మార్పులు, చేర్పులు చేయవచ్చని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏమైనా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, మార్పులు కావాలి అనుకుంటే దానికి ఎన్నికల సంఘం వారు అవకాశం ఇస్తారని తెలిపారు. ఈవీఎంల గోడౌన్ సందర్శనను రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశం రోజునే జరిగితే బాగుంటుందని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా కలెక్టర్ సమ్మతిస్తూ డీఆర్‌వోకు ఆదేశాలు జారీ చేయడంతో సమావేశం అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డీఆర్‌వోతో కలిసి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను సందర్శించారు. సమావేశంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టపగలే చోరీ

110 గ్రాముల బంగారం అపహరణ



బీరువాను పగులగొట్టిన దృశ్యం

రైల్వేకోడూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవరాజపురం పంచాయతీ పరిధిలోని కాపుపల్లెకు చెందిన గిద్దలూరు సుబ్రహ్మణ్యం ఇంటిలో బుధవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారు నగలతో పాటు నగదును దోచుకెళ్లారు. బాధితుడి వివరాల మేరకు... ఉదయాన్నే సుబ్రహ్మణ్యం ఆయన భార్య నాగమణిలు ఇంటికి తాళాలు వేసి వివిధ రకాల పనులకు వెళ్లిపోయారు. అనంతరం బాధితులు ఇంటికి వచ్చి బీరువాను పరిశీలించగా అందులో ఉన్న 11 తులాల బంగారం నగలు (110 గ్రాములు), రూ.10 వేలు నగదు, రెండు వెండి వస్తువులు కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. అలాగే వేలిముద్రల నిపుణులు పరిశీలించారు.

రాజంపేట మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసులు



రాజంపేటటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా జి.శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన గూడూరు, గుత్తి, పెనుగొండ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీ నేపథ్యంలో రాజంపేట కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారాలతో క్లీన్ అండ్ గ్రీన్ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు.

ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం, శాలువా కప్పి ఆహ్వానించారు.

ఐఎస్‌వో సర్టిఫికేషన్ పనులు పరిశీలించిన డీపీవో



పనులను పరిశీలిస్తున్న డీపీవో మస్తాన్

పీలేరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పీలేరు గ్రామ పంచాయతీకి ఐఎస్‌వో సర్టిఫికేషన్ కోసం జరుగుతున్న పనులను బుధవారం డీపీవో మస్తాన్ వలీ పరిశీలించారు. ఐఎస్‌వో సర్టిఫికేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన పంచాయతీల్లో పీలేరు కూడా ఒకటి. అందు కోసం గత వారం రోజులుగా పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం వాటిని డీపీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులన్నింటినీ వీలైనంత త్వరగా పూర్తి చేసి డాక్యుమెంటేషన్ చేసి పంచాతీరాజ్ కమిషనర్‌కు పంపాలని ఈవో గురుమోహన్‌ను ఆదేశించారు. అనంతరం రికార్డుల నిర్వహణ, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై సమీక్షించారు.

ఉగ్ర దాడి మృతులకు జనసేన సంతాపం



గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్స్‌తో ఎమ్మెల్యే శ్రీధర్

రైల్వేకోడూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జనసేన రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బుధవారం గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్స్ పట్టుకుని సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్ము కశ్మీర్ లోని పైనస్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం అమానుష చర్య అని తెలిపారు. 28 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. దేశాన్ని చీల్చేందుకు ఉగ్రవాదులు చేపట్టిన ఈ చర్యను గొంతుతో వ్యతిరేకించాలని, అమాయకుల పై జరిగిన ఉగ్రదాడి మన దేశ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. కార్యక్రమం లో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మూలపల్లెలో చిరుత సంచారం



మూలపల్లె రహదారిలో సంచరిస్తున్న చిరుత

సిద్దవటం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : సిద్దవటం మండలంలోని మూలపల్లె గ్రామ సమీపాన కడప ఫారెస్ట్ రేంజ్ పరిధి కనుమలోపల్లె బీట్‌లో చిరుతపులి, చిరుత కూనలు సంచరించాయి. మంగళవారం రాత్రి చిరుత పులి, రెండు చిరుత కూనలు మూలపల్లె-సిద్దవటం రోడ్డులో సంచరిస్తూ గ్రామ సమీపాన ఉన్న కొట్టేటి పద్మావతమ్మ మామిడి తోటలోకి వెళుతుండగా హెచ్‌పీసీఎల్ గ్యాస్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న లయన్ వాకర్‌లు బి.ఎల్లయ్య, విష్ణు మాచుపల్లె గ్రామం నుంచి బొలెరో వాహనంలో వస్తుండగా వాటిని తమ మొబైల్‌లో చిత్రీకరించారు. విషయం తెలుసుకున్న కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్, అటవీశాఖ సిబ్బంది పాదముద్రల గుర్తింపు కోసం మామిడి తోటలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో రాత్రివేళల్లో జాగ్రత్తగా ఉండాలని, గ్రామంలో చాటింపు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తామని, ద్విచక్ర వాహనంలో వెళ్లే వాహనదారులు రాత్రివేళల్లో జాగ్రత్తలు వహించి వెళ్లాలని, వేసవి కాలం దృష్ట్యా అటవీ ప్రాంతం నుంచి చిరుత పులులు తాగునీటి కోసం వచ్చి ఉంటాయని ఆయన అన్నారు. చిరుతపులి సంచారం గురించి తెలిసిన సమీప గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొన్ని రోజుల కిందట రాజశేఖర్‌యాదవ్ అనే వ్యక్తికి చెందిన మేక కనపడకపోవడంతో గ్రామం చుట్టుపక్కల గాలింపు చేపట్టగా గ్రామ సమీపాన అటవీ ప్రాంతంలో చిరుత దాడిలో మృతి చెందినట్లు గ్రామస్థులు గుర్తించారు.

ఐసీడీఎస్ 'కుక్కర్ల' అవినీతి కేసులో

దోషులుగా ఐదుగురు సీడీపీవోలు

- చర్యల కోసం ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం
- ఒక ఏసీడీపీవో విషయంలో సందిగ్ధత

కలికిరి/కడప ఎన్టీఆర్‌సర్కిల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కడప జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో జరిగిన కుక్కర్ల కొనుగోలులో జరిగిన భారీ అవినీతికి సంబంధించిన కేసులో పదేళ్ల తరువాత ఎట్టకేలకు ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. అప్పటి జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ కడప జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టరుతో సహా ఐదుగురు సీడీపీవోలను దోషులుగా నిర్ధారిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేయడం కోసం 2015లో జరిగిన కుక్కర్ల కొనుగోలు వ్యవహారంలో మొత్తం రూ.73 లక్షల 94 వేల 369 అవినీతి జరిగిందని విచారణలో తేలింది. అప్పటి కడప ఉమ్మడి జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టరుగా పనిచేసిన కె.లీలావతి ప్రధాన సూత్రధారిగా తేలింది. అయితే విచారణ జరుగుతున్న దశలోనే ఆమె నాగపూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2019 జూలై 24న మరణించింది. దీంతో ఆమె పైన కేసును ముగించారు. అయితే ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని ఆమెకు రావలసిన పరిహారాల నుంచి ఖజానాకు చెల్లించే విధంగా ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు 2015లో ప్రిస్టేజీ ప్రెజర్ కుక్కర్లను పంపిణీ చేసేందుకు ఆ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీనికి అనువుగా కడప ఎంఅండ్‌ఎస్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొద్దుటూరు ఎం.ఎస్.ఎంటర్‌ప్రైజెస్‌లకు ఆర్డరు పెట్టారు. కుక్కర్ల కోసం రెండు సంస్థలకు పీడీ ముందస్తుగా బిల్లులు చెల్లించేశారు. మొత్తం చెల్లింపులు పూర్తయి తొమ్మిది నెలలు గడిచినా ప్రొద్దుటూరు సంస్థ నుంచి రావలసిన కుక్కర్లు అందకపోయినా పీడీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఇక కడప సంస్థ నిబంధనల ప్రకారం ప్రిస్టేజీ బ్రాండు కుక్కర్లు సప్లై చేయకపోయినా పట్టించుకోలేదు. మరో వైపు కుక్కర్ల సరఫరా జరిగినట్లు ఆమె ధృవీకరించేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పి.నిర్మల అనే మహిళ ఏపీ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టరు, మరో విచారణాధికారి జరిపిన విచారణలో అవినీతి జరిగిన విషయం తేలింది. మొత్తం దాదాపు రూ.74 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించారు. పీడీ కె.లీలావతితో పాటు అప్పటి కడప ఐసీడీఎస్ సీడీపీవో వి.అరుణకుమారి, కమలాపురం ఏసీడీపీవో శ్రీమాతమ్మ, లక్కిరెడ్డిపల్లె సీడీపీవో రమాదేవి, రాయచోటి సీడీపీవో పి.భారతి, సిద్దవటం సీడీపీవో పి.నిర్మలను దోషులుగా తేల్చారు. ప్రస్తుతం సీడీపీవోలుగా పనిచేస్తున్న వి.అరుణకుమారి (కడప), పి.రమాదేవి (లక్కిరెడ్డిపల్లె), పి.నిర్మల (సిద్దవటం)పై చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టరును ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో ప్రెజర్ కుక్కర్ల కొనుగోలు అనంతరం మిగిలిన సొమ్మును ప్రభుత్వానికి నిర్దిష్ట సమయంలో తిరిగి చెల్లించని పి.నిర్మలపై ఉన్న మరో అభియోగంలో విడిగా మరో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే ఈ వ్యవహారంపై జరిగిన విచారణలో దోషిగా తేలిన మరో రాయచోటి ఏసీడీపీవో శ్రీమాతమ్మపై ఏ చర్య తీసుకోవాలనే విషయంలో మాత్రం ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఈ మేరకు రాష్ట్ర స్త్రీ, శిశు, ప్రత్యేక ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పుష్పగిరి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ



వల్లూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన పుష్పగిరి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను బుధవారం పుష్పగిరి వైద్యనాథేశ్వరాలయంలో ఏసీ మల్లికార్జున, చైర్మన్ సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈనెల 25 నుంచి మే 4 వరకు బ్రహ్మోత్సవాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 29న మంగళవారం చందనోత్సవం, 30న బుధవారం గరుడసేవ, మే 1న శ్రీరాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ, శ్రీకామాక్షి సమేత వైద్యనాథేశ్వర కళ్యాణ మహోత్సవం, మే 2న శుక్రవారం రథోత్సవం ఉంటుం దన్నారు. అలాగే చివరి రోజు 4న ఆదివారం చక్రస్నానం, పుష్పయాగం ఉంటుందని తెలిపారు. 30న ఓల్ కేటగిరి ఎడ్లతో బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, ఎస్ఐ పెద్ద ఓబన్న, ఆధ్యాత్మికవేత్త రామచంద్రారెడ్డి, ఆదినిమ్మాయపల్లె మాజీ ఉప సర్పంచ్ రమణారెడ్డి, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

దువ్వూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): దొంగతనాల నియంత్రణకు రోడ్డుమీద అంగళ్లు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఎస్ఐ వినోద్‌కుమార్ సూచించారు. దువ్వూరు గ్రామ పరిధిలోని రహదారిలో అంగళ్ల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. దొంగతనాలను అరికట్టాలంటే సీసీ కెమెరాలు ప్రముఖపాత్ర వహిస్తాయని, ముందుగానే జాగ్రత్తగా ఉంటే ఎంతో మేలు కలుగుతుందన్నారు.

పది ఫలితాల్లో గురుకుల విద్యాపీఠ్ ప్రభంజనం



టాపర్స్‌ను అభినందిస్తున్న గురుకుల్ పాఠశాల డైరెక్టర్ ఏ.వీరకుమారి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కడప నగరం గురుకుల్ విద్యాపీఠ్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్.చంద్రకళ 595, హలీమా ఫాతిమ 594, ఎ.మనోగ్న 590, ఎ.దీపికారెడ్డి 590, ఇ.నేహారెడ్డి 588, సుభాన్‌బీ 587, ఖ్యాతి శ్రీస్వాతి మైత్రి 584, వెంకటసాయి 584 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఏ.వీరకుమారి, సీఈవో ఏఎల్ వివేకానంద, బి.పల్లవి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు.

ప్రతిభ చాటిన బాల వికాస్ విద్యార్థులు





కడప ఎర్రముక్కపల్లె బాలవికాస్ హైస్కూల్లో విద్యార్థులు పది పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ సాధించారని పాఠశాల డైరెక్టర్ గంగయ్య, కరస్పాండెంట్ తెలిపారు. ఎస్.గౌసియ 594, ఎం.వీణ సహన 593, ఆర్.రిహానహృష్ట, టి.ప్రదీప్ కుమార్, కె.సుదీప్తి, ఈ.లాస్య వీరు నలుగురు 592, ఎన్.గీతక 591 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు.

పవన్ విద్యార్థుల ప్రభంజనం



ఎం.స్రవంతి, టి.స్నేహలత, ఎస్.మల్లిక్ బాషా

కడపలో నగరంలోని అక్కాయపల్లె పవన్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ లెక్కల జోగి రామిరెడ్డి తెలిపారు. ఎం.స్రవంతి 596 మార్కులతో టాపర్‌గా నిలిచారన్నారు. టి.స్నేహలత 594, ఎస్.మల్లిక్ బాషా 588 మార్కులు సాధించారన్నారు. పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

సత్తా చాటిన సాయిబాబా విద్యార్థులు



స్కూల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థి, విద్యార్థినులను అభినందిస్తున్న పాఠశాల వైస్ చైర్మన్ సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి

కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ సమీపంలోని సాయిబాబా హైస్కూలు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల వైస్ చైర్మన్ ఎంవీ సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కె.ధనుంజయ ఆచారి 595 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. గరుణ రిషిత 586, షేక్ ఫరహాన 586, నికిత 585, 500 మార్కులకు పైగా 29 మంది, 500పైగా 80 మంది మార్కులు సాధించినట్లు తెలిపారు.

వేంపల్లె చైతన్య విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న వేంపల్లె చైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

వేంపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వేంపల్లె చైతన్య హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆ పాఠశాలలో చదివిన సాయినాథ్ పాఠశాలలో 597 మార్కులు సాధించి సత్తా చాటారు. అలాగే గురుభావన 595 మార్కులు, టీవీ ఉదయ్‌అర్జున్, ఎం.శరత్ శివలు 592 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డిలు అభినందించి మిఠాయిలను తినిపించారు. 97 మార్కులతో ప్రతిభ చూపిన సాయినాథ్ ఏరోనాటికల్ ఇంజనీర్ కావడమే లక్ష్యమని తెలిపారు.

ఉచిత డీఎస్సీ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

చెన్నూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే డీఎస్సీ ఉచిత కోచింగ్‌ను అభ్యర్థులు వినియోగించుకోవాలని ఎంఈవో-1గంగిరెడ్డి, ఎంఈవో-2 సునీత, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజాలు తెలిపారు. మండల విద్యాకేంద్రంలో బుధవారం ఉచిత కోచింగ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీని బోధించడంలో సుదీర్ఘ అనుభవం ఉన్న తెలుగు రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయులతో ఈ కోచింగ్ ఏర్పాటు చేశాన్నారు. ఉపాధ్యాయ పోస్టులు సాధించాలన్న తపన ఉన్న అభ్యర్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ పొందుతున్నారని.. ఆ అవసరం లేకుండానే యూటీఎఫ్ భవన్‌లో ఈ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9440384701, 9885125056 నెంబర్లను సంప్రదించి తమ పేర్లు రిజిస్టరు చేసుకోవాలని కోరారు.

26న బీచ్ కబడ్డీ క్రీడాకారుల ఎంపికలు

కడప స్పోర్ట్స్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): యోగి వేమన యూనివర్సిటీ క్రీడా మైదానంలో ఈనెల 26వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు బీచ్ కబడ్డీ పురుషుల, మహిళల క్రీడాకారుల ఉమ్మడి కడప జిల్లా ఎంపికల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరచి ఎంపికైన వారు కాకినాడలో మే 2, 3, 4, తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కడప, అన్నమయ్య జిల్లాలలో గల బీచ్ కబడ్డీ క్రీడాకారులు తప్పక హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 9949304160, 9133480661 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ వర్కింగ్ సెక్రటరీ టి.శ్రీవాణి, ట్రెజరర్ సి.కొండయ్య పాల్గొన్నారు.

పరీక్షలకు శనగ విత్తనాల సేకరణ

ప్రొద్దుటూరు రూరల్ , ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): స్కోప్ సర్టిఫికెట్ల జారీ నిమిత్తం సేకరించిన శనగ విత్తనాలను ల్యాబ్‌కు పంపి వాటిల్లో ఎలాంటి రసాయనాలు లేవని ధ్రువీకరించిన తర్వాత రైతులకు స్కోప్ సర్టిఫికెట్ జారీ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ ఏడీఏ సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథార్టీ జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆకుల వంశీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ ద్వారా రిజిస్టర్ అయిన శనగ పంటకు సంబంధించిన ఇండ్‌గ్యాప్ పొలంబడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాల సేకరణను చేపట్టారు. ఏవో శివశంకర్ మాట్లాడుతూ రైతులు స్కోప్ సర్టిఫికెట్ పొందిన తర్వాత తమ ఉత్పత్తులకు అధిక ధర లభించే మార్కెటింగ్ అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రింటర్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, ప్రొద్దుటూరు ఎఫ్‌టీవో సీఈవో పవన్‌కుమార్, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

100 మూటల రేషన్ బియ్యం సీజ్

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): అక్రమంగా స్టాక్ ఉంచిన 100 మూటల రేషన్ బియ్యాన్ని సీఎస్‌డీటీ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. పేర్లశివారెడ్డి వీధిలోని ఓ ఇంట్లో నిల్వ ఉంచిన బియ్యాన్ని మంగళవారం రాత్రి అధికారులు సీజ్ చేశారు. అయితే పూర్తి సమాచారం తెలియక పోవడంతో బుధవారం విచారించారు. మైదుకూరుకు చెందిన కొత్తపల్లె వీరకుమార్ ఈ బియ్యాన్ని స్టాక్ ఉంచినట్లు తెలియడంతో అతనిపై కేసు నమోదు చేసి, బియ్యాన్ని గోడౌన్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. కాగా, రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఎర్రగుంట్ల అడ్డాగా మారిపోయిందనే ఆరోపణలు జోరుగా వినిపి స్తున్నాయి.

డబ్బులు తీసుకొని మోసం... కేసు నమోదు

కొండాపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకయ్యకాలువ గ్రామానికి చెందిన అభ్యుదయ హ్యూమన్‌రైట్స్ నాయకురాలు రామంజనమ్మ డబ్బులు తీసుకొని మోసం చేశారని కొండాపురం గ్రామానికి చెందిన ట్రైబల్ ఫెడరేషన్ నాయకురాలు డేరాజ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టుచీరలు తక్కువ ధరకు ఇప్పిస్తానని 8నెలల కిందట రెండు విడతలగా రూ.లక్ష తీసుకున్నట్లు జ్యోతి తెలిపారు. చీరలు ఇప్పించకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా రామాంజనమ్మ, ఆమె కుమారుడు అరుణ్‌కు మార్ తమ మీదనే లేనిపోని ఆరోపణలు చేస్తూ ఎదురు దాడికి దిగుతున్నారని జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసిం ది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

అత్యాచారం, హత్య కేసులో జీవిత ఖైదు



జీవిత ఖైదు శిక్ష పడ్డ నరసింహులు

కడప రూరల్/ సిద్దవటం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం పీఎస్ పరిధిలో 2022 సంవత్సరంలో మతిస్థిమితం లేని ఓ మహిళపై అత్యాచారం చేసి.. ఆపై హత్యకు పాల్పడిన కేసులో నరసింహులు (50) అనే నిందితుడికి జీవితఖైదు శిక్షతో పాటు రూ.1,00,000లను జరిమానా విధిస్తూ కడప 7వ అదనపు జిల్లా కోర్టు జడ్జి జీఎస్ రమేష్‌కుమార్ తీర్పును వెలువరించారు. కడప నగరం చలమారెడ్డిపల్లె లోని సాయినగర్‌కు చెందిన కిన్నెర ఉమామహేశ్వరి మతిస్థిమితం సరిగాలేక మాచుపల్లె గ్రామంలోని ఎల్లమ్మ గుడి ముందు పడుకొని ఉండగా.. పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన భిక్షాటన చేసుకుంటున్న నరసింహులు ఆమెను కత్తితో గాయపరిచి బలవంతంగా శారీరకంగా అనుభవించి హత్య చేశాడు. ఈమేరకు సిద్దవటం పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి.. సాక్షులను సకాలంలో కోర్టు ఎదుట హాజరు పరచా రు. ఈమేరకు ఆడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యాస్మిన్ కోర్టులో సాక్షధారాలతో వాదనలు వినిపించి నేరం రుజువుచేయడంతో జడ్జి పై తీర్పును వెలువరించారు. నేరస్తుడికి శిక్షణ పడేలా సాక్ష్యాధారాలతో నేర నిరూపణలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

కడప ఓంశాంతినగర్‌లో చోరీ

- 9 తులాల బంగారు నగలు అపహరణ

కడప క్రైం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ఓంశాంతినగర్‌లోని న్యాయవాది ఇంట్లో దొంగలు పడి బంగారు నగలు దోచుకెళ్లారు. చిన్నచౌకు సీఐ ఓబులేసు, ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్ఐ వివరాల మేరకు... ఓంశాంతినగర్‌లో నివాసం ఉంటున్న నీలిమ కడప జిల్లా కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తోంది. రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగిలిపోయి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న తొమ్మిది తులాల బంగారు నగలను అపహరించినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. క్లూస్ టీంతో దొంగల వేలిముద్రలు సేకరించినట్లు తెలిపారు. అలాగే పక్కీరుపల్లెలో నివాసం ఉంటున్న హరినాధరెడ్డి ఉదయం భార్యతో కలిసి పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఈ లోపు బీరువాలో ఉన్న 9 తులాల బంగారు నగలు అపహరించినట్లు ఎస్ఐ రాజరాజేశ్వరెడ్డి తెలిపారు.

10 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

జమ్మలమడుగు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులోని కోవెలకుంట్ల రోడ్డులో బుధవారం సాయంత్రం పది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. రాబడిన సమాచారం మేరకు అర్బన్ సీఐతోపాటు ఎస్ఐ రామకృష్ణ, వారి సిబ్బంది జూద గృహం వద్దకు వెళ్లి పది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.27 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సెలింగ్

కడప క్రైం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున జిల్లా వ్యాప్తంగా పలు పోలీసుస్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించా రు. తనిఖీల్లో రికార్డులు లేని 57 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, వాహనం స్వాధీనం చేసుకున్నారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్తులు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి అనుమానితుల సమాచారాన్ని డయల్ 100 ద్వారా పోలీసు శాఖకు అందించాలని సూచించారు.

ప్రజలకు బాధ్యతగా సేవలందించాలి : ఎమ్మెల్యే వరద



మండల సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరద

రాజుపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ సభాభవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా, రేషన్ తదితరవాటిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సమావేశానికి అన్నిశాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. హాజరు కాని అధికారుల బాధ్యతారాహిత్యం ఇట్టే తెలుస్తోందని, వారిపై కలెక్టరు ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి పథకం కింద గ్రామాల్లో రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలని సూచించారు. రాజుపాలెంను కరువు మండలంగా ప్రకటించాలని, ఎక్కువశాతం మెట్టపొలంలో పంటలు నష్టపోయినట్లు ఎంపీటీసీలు, సర్పంచ్ కోరారు, దీనిపై తీర్మానం చేసి లెటరు ఇస్తే. కలెక్టరుకు అందించి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ఎంపీపీ నారాయణరెడ్డి. జడ్పీటీసీ అంజనీకుమారి, ఎంపీడీవో వెంకట రమణారెడ్డి, తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పైపులైను లీకేజీకి మరమ్మతులు

పెనగలూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): 'పైపులైను లీకేజీ అరికట్టండి' అనే శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు ఎంపీడీవో విజయరావు, ఈవోపీఆర్‌డీ హరిప్రసాద్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను వెంటబెట్టుకొని అరుంధతివాడలో నూతన పైపులైన్ ఏర్పాటు చేశారు. దీంతో రెండు రోజులుగా నీరు సరఫ రాలేని దళితవాడకు తాగునీరు అందడంతో కృతజ్ఞతలు తెలిపారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

ఒంటిమిట్ట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కశ్మీరులో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ బుధవారం సాయంత్రం ఒంటిమిట్టలో బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు వేణుగోపాల్‌రాజు, మండల బీజేపీ అధ్యక్షుడు రుద్రరాజు, ఆర్‌ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఒంటిమిట్ట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులు ఒకటో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించామని తెలిపారు.

'పది' ఫలితాల్లో విద్యార్థుల విజయదుందుభి

> పదవ తరగతి ఫలితాల్లో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. దాదాపు అన్ని పాఠశాలల్లో 580కి పైగా మార్కులు సాధించారు. ఇక వీరబల్లిలో 595, సిద్దవటంలో 594, రాజంపేటలో 590 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

వీరబల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండలంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కృష్ణయ్య తెలిపారు. మండలంలో మొత్తం 366 మంది పరీక్ష రాయగా 316 మంది పాసయ్యారు. కాగా పెద్దివీడు రెడ్డివారిపల్లె జడ్పీ హైస్కూల్ విద్యార్థిని 600కు 595 మార్కులు సాధించి ప్రతిభ చూపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

సిద్దవటం: మండలంలోని సిద్దవటం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని అతికారి పల్లవి 594 మార్కులు సాధించారు. ఈ మేరకు ఎంఈవో పద్మజ, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది 74 మంది పరీక్షలు రాయగా 48 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.

రాజంపేటటౌన్: రాజంపేట మండల పరిధిలోని కొత్తబోయనపల్లె ఎస్‌జేఎస్‌ఎం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి జి.పినిహాస్ అనే విద్యార్థి 590 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాలలో మొత్తం 75 మందికి 59 మంది పాసై 81 శాతం మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

లక్కిరెడ్డిపల్లె: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఘనవిజయం సాధించాయి. దేవళంపల్లి జడ్పీఎస్‌కు చెందిన కిశోర్ బాబు 600/575, ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన మేఘన 600/573, షణ్ముఖ రాయల్ 600/572, విశ్వభారతి హైస్కూల్‌కు చెందిన రిషిత 600/571లు మంచి ఫలితాలు సాధించారు. అలాగే అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో మంచి ప్రతిభ చూపారు.

సంబేపల్లె: సంబేపల్లెలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థి షేక్.జాఫర్ 584 మార్కులతో మండల ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ విద్యార్థిని సయ్యద్ రుక్సానా 577 మార్కులతో ద్వితీయ స్థానం, కేజీబీవీ పాఠశాలకు చెందిన సాయిప్రణతి 572 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.

సుండుపల్లె: మండలంలోని విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చినట్లు ఎంఈవోలు వెంకటేశ్‌నాయక్, రవీంద్రనాయక్‌లు తెలిపారు. రాయవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని షేక్.ఆసియా 588 మార్కులు, తిమ్మసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన రామజగదీశ్ 581, పింఛా జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నయోమి హీలిన 581, తృతీయ స్థానం రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వఫా 579 మార్కులు సాధించినట్లు తెలిపారు.



ప్రతిభ చూపిన సుండుపల్లె విద్యార్థులు ఆసియా, రామజగదీశ్, నయోమిహీలినా, వఫాలు



రైల్వేకోడూరు: సి.గీతిక, ఒంటిమిట్ట: అలేఖ్య, పెనగలూరు: జాహ్నవి, చిట్వేలి: జోషిత

రైల్వేకోడూరు: రైల్వేకోడూరు ప్రభుత్వ జడ్పీ బాలికల హైస్కూలుకు చెందిన విద్యార్థునులు విశేష ప్రతిభ చూపారు. బుధవారం స్కూలు ప్రధానోపాధ్యాయుడు చీర్ల రామయ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో సీ.గీతికకు 600 మార్కులకు గాను 587, ఎస్.పద్మశ్రీకి 568 మార్కులు, పులి వర్షితకు 563 మార్కులు సాధించినట్లు తెలిపారు. 500 మార్కులను 23 మంది విద్యార్థునులు సాధించినట్లు తెలిపారు.

పెనగలూరు: మండలంలోని ఆదర్శ పాఠశాలలో 95 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.సహజబ్లెస్సీ తెలిపారు. ఈ పాఠశాల విద్యార్థి కడప మోక్షిత 600 మార్కులకు గాను 581 మార్కులు సాధించింది. అలాగే మండలంలోని ఎగువసిద్దవరం గ్రామానికి చెందిన గోపిగారి జాహ్నవి 586 మార్కులు సాధించి ప్రతిభ చూపారు.

ఓబులవారిపల్లె: మండలంలో విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు ఎంఈఓ రెడ్డయ్య తెలిపారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిలో ముక్కావారిపల్లె జడ్పీ హైస్కూల్‌కు చెందిన శ్రామిక 589 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానం మంగంపేటలోని ఏపీఎండీసీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి డి.చేతన్‌రెడ్డి 587 మార్కులు సాధించారు. అలాగే ఏపీఆర్ స్కూల్ ముక్కావారిపల్లె విద్యార్థి వై.గురుసాయినాధ్ 584 మార్కులు సాధించి మండల స్థాయిలో మూడో స్థానంలో నిలిచారు. మొత్తం 612 మంది పరీక్షలు రాయగా 67 మంది ఫెయిలయ్యారు.

పుల్లంపేట: మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఆదర్శ పాఠశాలకు చెందిన సురక్ష 573, పర్వీన్ 571 మార్కులు సాధించారు. మండలంలో 386 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 309 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవోలు నాగతిరుమలరావు, చక్రధర్‌రాజుల తెలిపారు.

చిట్వేలి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.లక్ష్మీ త్రివేణి 579 మండల టాపర్‌గా నిలిచిందని ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్ తెలిపారు. అలాగే 17 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు వచ్చాయన్నారు.

నందలూరు: పాటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న తురక మణిదీప్ 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. అదే పాఠశాలకు చెందిన షణ్ముక శ్రీనివాస్ 578 మార్కులు, మహాత్మాజ్యోతిబా పూలే ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులు కె.వెంకటశైలజ 579 మార్కులు, పి.కాశీవిశాలక్ష్మీ 577, బి.ప్రణవి 574 మార్కులు సాధించారు. ప్రిన్సిపల్ నాగేశ్వరి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఒంటిమిట్ట: పది ఫలితాల్లో 55 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో మూడు పాఠశాలల నుంచి 322 మంది పరీక్షలు రాయగా 177 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని మంటపంపల్లె పెన్న పాఠశాల నుంచి అలేఖ్య 592, ఒంటిమిట్ట ఉన్నత పాఠశాల నుంచి ఐశ్వర్య 566 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఉగ్రవాదుల పట్ల కఠినంగా వ్యవహరించాలి

నందలూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదుల పట్ల కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు జంబు సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం రాత్రి కశ్మీరులో ఉగ్రవాదుల చర్యను నిరసిస్తూ బస్టాండు కూడలిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీహరి, ఉపేంద్ర, టీడీపీ నాయకులు మోడపోతుల రాము పాల్గొన్నారు.

రైల్వేగేటు మూసివేత

రైల్వేకోడూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉర్లగట్టుపోడు రైల్వేగేటును ఈ నెల 25, 26 తేదీల్లో మూసివేస్తున్నట్లు రైల్వేకోడూరు పీడబ్ల్యూపై కార్యాలయం ఇంజనీర్ అకిలేష్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్లగట్టుపోడు రైల్వేగేటుకు మరమ్మతుల కారణంగా రెండు రోజుల పాటు మూసివేస్తున్నట్లు వివరించారు. ప్రజలు బొజ్జావారిపల్లె, రైల్వేకోడూరు రైల్వేగేట్ల ద్వారా ఆయా గ్రామాలకు వెళ్లాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



ప్రజల సమస్యలపై ఆరా తీస్తున్న మంత్రి

రాయచోటిటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర రవాణ, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని స్టేట్ గెస్ట్‌హౌస్‌లో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బాధితులను ఒక్కొక్కరిని పిలిచి వారి సమస్యలు విని సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఫోన్ చేసి పరిష్కరించమని ఆదేశించారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే వారికి అధికారులపై, ప్రజాప్రతినిధులపై నమ్మకం ఉంటుందని తెలిపారు.

చిన్నమండెం: సమస్యల రహిత సమాజం కోసం జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో గల తమ నివాసంలో మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా జిల్లాలో ప్రజలు వివిధ సమస్యలపై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాను సమస్యల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.

ప్రారంభమైన నవమి ఉత్సవాలు

పెనగలూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పి.కొత్తపల్లె గ్రామంలో గల కోదండరామాలయంలో బుధవారం రాత్రి నుంచి నవమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామ పెద్దలు, యూత్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో నాలుగు రోజుల పాటు ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం రాత్రి గ్రామంలోని పలువీధుల్లో వాహనంపై సీతారామ లక్ష్మణుల ఉత్సవ మూర్తులను గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం వసంతోత్సవంతో నవమి ఉత్సవాలు ముగుస్తాయని గ్రామ పెద్దలు తెలిపారు.

సాతుపల్లెలో సీతారాముల కల్యాణం

సాతుపల్లె గ్రామంలో బుధవారం రాత్రి పెనగలూరు-1 ఎంపీటీసీ చాపల అనురాధమ్మ, సుబ్బారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది.

30న క్రికెట్ టోర్నమెంట్

సుండుపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో స్వర్గీయ మిన్నమరెడ్డి శివారెడ్డి జ్ఞాపకార్థం ఈ నెల 30న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జయరామ్, వెంకటేశ్‌లు బుధవారం తెలిపారు. ఈ నెల 27వ తేదీలోపు ఆసక్తి గల క్రీడాకారులు తమ టీంల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 93987 01466 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 30న మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని తెలిపారు.

కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి: ఎస్ఐ

సిద్దవటం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కొత్త వ్యక్తులు గ్రామాల్లో తారసపడితే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ మహ్మద్‌రఫీ తెలిపారు. మాధవరం-1 గ్రామం, ఆలినగర్, పార్వతిపురం, మహబూబ్‌నగర్ గ్రామాల్లో బుధవారం నాకాబందీ నిర్వహించారు. సీఐ బాబు, ఒంటిమిట్ట ఎస్ఐ శివప్రసాద్, ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జీవనోపాధుల మెరుగుకు కృషి

వీరబల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): జీవనోపాధుల మెరుగుకు కృషి చేస్తున్నట్లు వెలుగు ఏపీఎం ఖాదర్‌వలి అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సమాఖ్య సిబ్బంది లక్ష్మీదేవి, గులాబ్‌జాన్, లావణ్య, సిబ్బంది కృష్ణయ్య, నాగేంద్ర, సుధాకర్, రాజు, సభ్యులు పాల్గొన్నారు.

'ఉగ్రవాదులను కాల్చి చంపాలి'

రాజంపేటటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్ముకశ్మీర్ ఘటనలో ఉగ్రవాదులను కాల్చి చంపాలని అన్ని రాజకీయ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. బుధవారం పట్టణంలోని ఆర్‌అండ్ బీ అతిథిగృహం నుంచి ర్యాలీ చేపట్టారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌నాయుడు, సునీత, టీడీపీ నేతలు కుమార్, చంద్రమౌళి ఉన్నారు.

అక్షర స్కూల్ విద్యార్థుల సత్తా



ప్రతిభ చూపిన ఇ.ప్రియదర్శిని, జి.సౌమ్య, ఎస్.ఆఫియా బేగం, జి.సాయిజ్యోష్ణ

రాజంపేటటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ సత్తా చాటుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.విజయచాముండేశ్వరి మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు 2025 ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యధికంగా 500కు పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించారని ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా 550 మార్కులకు పైబడి 28 మంది, 500 మార్కులు పైబడి 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అందులో ఈ ప్రియదర్శిని 600 మార్కులకు 594, జి.సౌమ్య 591, ఎస్.ఆఫియాభేగం 590, జి.సాయిజ్యోష్ణ 590 మార్కులు సాధించారన్నారు. పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు చక్కటి విద్యాభ్యాసం అందించడంతోనే విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణత సాధించడమేగాకుండా అధిక మార్కులు సాధించారని ఆమె తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉద్యోగులపై దాడులు సహించం : ఆర్డీవో



వీఆర్‌వోను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో

గాలివీడు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు సహించబోమని ఆర్డీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. పందికుంట వీఆర్‌వో జయన్నపై దాడికి నిరసనగా బుధవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట సిబ్బంది నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం చేపట్టగా వారికి ఆర్డీవో సంఘీభావం తెలిపారు. అనంతరం దాడి జరిగిన తీరు, దాడికి గల కారణాలను ఆయన బాధిత వీఆర్‌వో జయన్నను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న వీఆర్‌వోపై దాడికి తెగబడ్డ వెటర్నరీ అసిస్టెంట్ హేమసుందర్‌రెడ్డి, ఆయన తండ్రి రామచంద్రారెడ్డిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్కడే ఉన్న తహసీల్దార్ భాగ్యలత ఎస్ఐ రామకృష్ణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ బాలాజీ, మండల సర్వేయర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా భవానీశంకర్ విగ్రహప్రతిష్ఠ

సిద్దవటం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతిలో వెలసిన భవానీశంకర్ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం ప్రత్యేక పూజలు, అనంతరం స్వాముల వారి విశిష్టత వివరించారు. అనంతరం రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, జనసేనపార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారికృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉగ్రమూకల దాడి పిరికిపంద చర్య

రాయచోటిటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూకశ్మీర్‌లో చోటు చేసుకున్న ఉగ్రవాద దాడి పిరికిపంద చర్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

భాష్యం పాఠశాల విద్యార్థుల ఘనత



ప్రియజోష్నిని అభినందిస్తున్న తల్లిదండ్రులు

రాజంపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో రాజంపేట భాష్యం పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం.ప్రియజోష్ని 598 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించారు. దీంతో తల్లి ప్రియాంక, తండ్రి రామారావు ఆనందం వ్యక్తం చేస్తూ కుమార్తెను అభినందించారు. తల్లి ప్రియాంక భాష్యం పాఠశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తుండగా, తండ్రి రామారావు రైల్వేలో పనిచేస్తున్నారు. వీరి స్వగ్రామం విశాఖపట్టణం కాగా రామారావు రైల్వేడిపార్టుమెంట్‌లో పనిచేస్తూ ప్రస్తుతం నందలూరులో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె 598 మార్కులు సాధించడంతో ఆనందంగా ఉందని తెలిపారు.

ఆదర్శ స్కూలు విద్యార్థుల ప్రతిభ

రైల్వేకోడూరు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పది ఫలితాలలో రైల్వేకోడూరు ఆదర్శ స్కూలు విద్యార్థిని వల్లెపు మౌనిష 600 మార్కులకు 594 మార్కులు సాధించి ప్రతిభ చూపారు. బుధవారం స్కూలు కరస్పాండెంట్ కంచిరాజు చంగల్‌రాజు మాట్లాడుతూ పది పరీక్షల్లో తమ విద్యార్థులకు మంచి తర్ఫీదునిచ్చినట్లు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు మంచి సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎక్కడా విద్యార్థులు తప్పటడుగులు వేయకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పది పరీక్షల పట్ల విద్యార్థుల్లో భయాన్ని ఎలా పోగొట్టాలనే విషయంపై సూచనలు ఇచ్చామన్నారు. తన పాఠశాలలో 100 మంది 98 మంది పాసయ్యారన్నారు.

వేసవి సెలవులు.. కారాదు.. విషాదాంతం

● ఈతకు వెళ్లే చిన్నారులను ఓ కంట కనిపెట్టాలి : ఉపాధ్యాయులు ● ఈతలో మెలకువలు నేర్పించాలి : నిపుణులు

పీలేరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవులు అంటే పిల్లలు, యువతకు ఠక్కున గుర్తుకు వచ్చేది స్విమ్మింగ్. ఈతకు వెళ్లాలంటే వారికి ఎక్కడ లేని సరదా. అందునా సూర్యుడు భగభగమండుతున్న కారణంగా వాతావరణం నిప్పుల కుంపటిలా మారుతోంది. ఎండ వేడి నుంచి తప్పించుకోవడానికి, తోటి వారితో సరదాగా గడపడానికి చిన్నారుల దగ్గర నుంచి వృద్ధుల వరకు నీటి వనరుల వద్దకు ఈత కోసం పరుగులు తీస్తుంటారు.

సరదాగా గడపాలన్న ఆతృతలో నీటి వనరుల లోతు, ప్రమాదాలు గుర్తించడం లేదు. ఈత బాగా వస్తే సమస్య లేదు. ఈత రాకపోతేనే ప్రమాదం. సరదాగా కాస్త లోతుగా వెళదామని, సాహసం చేద్దామని అనుకుంటారు. కానీ పొంచి ఉన్న ముప్పును పట్టించుకోరు. దీంతో ప్రతి ఏడాది వేసవి సెలవుల్లో చాలామంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అంతులేని కడుపు కోత, తోటి వారిని జీవితాంతం వెంటాడే విషాద జ్ఞాపకాలు మిగుల్చుతున్నారు. అయితే చిన్నారులు, విద్యార్థులను ఈతకు వెళ్లకుండా ఆపలేని పరిస్థితులు నెలకొన్నాయని, అందుకని వారితో ఈత గురించిన మెలకువలు, పాటించాల్సిన జాగ్రత్తలను చర్చించడం మేలు అని చాలా మంది నిపుణులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు.

తల్లిదండ్రులే ఈతకు తీసుకెళ్లడం మేలు



చాలా సందర్భాల్లో పిల్లలు పెద్దవాళ్లకు చెప్పకుండానే ఈతకు వెళ్లిపోతుంటారు. ప్రమాదం జరిగిన తరువాత బాధపడే బదులు ప్రమాదాలు నివారించుకోవడం మేలు. ఎటువంటి చోట ఈతకు వెళ్లాలి, ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి, ఎటువంటి మెలకువలు పాటించాలి అన్న విషయాలను పెద్దవాళ్లు పిల్లలకు నేర్పాలి. పెద్దవాళ్లు తమ పనులను పక్కనపెట్టి వేసవి సెలవుల్లో పిల్లలకు ఈత నేర్పిస్తే వారి ఎదుగుదలకూ మంచిది.

- మాధవి, పీలేరు





పీలేరులోని ఏపీఐఐసీ లేఔట్-2 దగ్గర బావిలో ఈత ఆడుతున్న యువకులు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● బావుల్లో ఈతకు వెళుతుంటే ముందుగా బావి చుట్టూ ఉన్న పైభాగాన్ని గమనించాలి. ముళ్లపొదలు, బావి లోపల విష సర్పాలు ఉండే ప్రమాదం ఉంటుందని గ్రహించాలి.

● బావి లోపల ఇబ్బంది జరిగితే పైకి చేరుకునేందుకు బావి మెట్లు సరిగ్గా ఉన్నాయో లేదో గమనించాలి.

● టైరు, ట్యూబులు, బూరలు, వెదురు కర్రలు, సొరకాయ బూరలు, ఆయిల్ క్యాన్లు, తేలియాడే కర్రలు, స్విమ్మింగ్ ట్యూబులు తదితర వాటిల్లో పిల్లల బరువును బట్టి ఒక దానిని ఎంపిక చేసుకోవాలి. ఈతకు వాడే సాధనం, కట్టే తాళ్లను కచ్చితంగా ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి.

● అందరూ నీళ్లలో ఉండకుండా కనీసం ముగ్గురైనా బయట ఉండి నీటిలో ఉన్న వారిని నిశితంగా గమనిస్తూ ఉండాలి.

● ఈత నేర్చుకుంటున్న పిల్లల నడుము, భుజాలు పైకి వచ్చేలా పొడవైన తాడు కట్టి గట్టుపై ఉన్న వారికి మరొకరికి తాడు గట్టిగా పట్టుకోమని సూచించాలి.

● ఈత ఆడే సమయంలో నీళ్లలో ఉన్న మరొకరిని పట్టుకోరాదని, ఒకరినొకరు ముంచుకునే ఆటలు ఆడుకోరాదని హెచ్చరించాలి.

● ఈత నేర్చుకునే వారు భయంతో ఇతరుల మెడ గట్టిగా పట్టుకునే ప్రమాదం లేకుండా చూడాలి.

● అనుకోని ప్రమాదం జరిగితే వెంటనే పిల్లలను బోర్లా పడుకుని వీపుపై గట్టిగా చేతితో కొడుతూ దగ్గు వచ్చేలా చూడాలి. కాసేపటి తరువాత వెల్లకిలా పడుకోబెట్టి తల పక్కకు పెట్టి పొట్టపై ఒత్తుతూ మధ్యలో ఛాతీపై ఒత్తిడి చేయాలి. నీళ్లు తాగించకుండా చేతులు, కాళ్లు రుద్ది శరీరంలో వేడి పుట్టించాలి. గాలి పీల్చుకునే వరకు ప్రయత్నం చేయాలి.

● నైలాన్ దుస్తులు మాత్రమే ధరించి ఈతకు వెళ్లేలా చూడాలి. ఆడపిల్లలు అయితే లోదుస్తులు బిగుతుగా ఉండేలా, పైదుస్తులు వదులుగా ఉండేలా చూడాలి.

● ఈత ఆడి వచ్చిన వెంటనే మంచి నీటితో తప్పనిసరిగా స్నానం చేసేలా చూడాలి. లేకుంటే పలు చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రవాహం ఎక్కువగా ఉండే నీటిలో ఈత నేర్చుకోవడం, ఈత కొట్టడం ప్రమాదకరమని నేర్పాలి.

● పై నుంచి దూకడం వల్ల లోపలున్న రాళ్లు, చెట్లు, తీగలు, బురద ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి తొలిసారి ఈతకు వెళ్లినప్పుడు ఆ ప్రాంతం గురించి తెలిసిన వారి సలహా తీసుకోవాలి. నీళ్లలో రెండుసార్లు కిందికి పైకి రావడం చూస్తే వెంటనే కాపాడాలి.

● ఐదు అడుగుల కంటే ఎక్కువ లోతు ఉన్న నీళ్లలో ఈత ఆడాలంటే పెద్దల సమక్షంలో వెళ్లాలని పిల్లలకు నేర్పాలి.

● పట్టణీకరణ పెరిగిపోయిన నేపథ్యంలో చెరువులు, కుంటల్లో ఉన్న మట్టి కోసం జేసీబీలతో పెద్దపెద్ద గుంతలు తీసేస్తున్నారు. అటువంటి చోటుకు వెళ్లకుండా ఉంటేనే మంచిదని చెప్పాలి. నీటి వనరుల వద్ద సెల్ఫీలు, సరదా ఫొటోల కోసం ప్రయత్నం చేయరాదని నేర్పాలి.

కొత్త ప్రదేశాల్లోని నీటి వనరుల్లో ఈతకు వెళ్లకూడదు



బాగా తెలిసిన ప్రదేశాలు లేదా ఇతరులు వినియోగించుకుంటున్న బావులు, కుంటల్లోనే ఈతకు వెళ్లాలి. కొత్త ప్రదేశాల్లోకి వెళ్లకూడదు. అందునా పీలేరు పరిసర ప్రాంతాల్లోని అనేక చెరువులు, కుంటల లోతు తెలుసుకోవడం చాలా కష్టం. ఒక మోస్తరుగా ప్రవహించే నదులు, కాలువలు, చిన్న చిన్న కుంటలు, చెక్‌డ్యాంలలో ఈతకు వెళితే ఎటువంటి ప్రమాదాలు బారిన పడకుండా ఉండవచ్చు. సెలవులు కాబట్టి పిల్లలు ఎక్కడకు వెళుతున్నారో పెద్దవాళ్లు గమనిస్తూ ఉండాలి. ఈత బాగా వచ్చే వరకు పెద్దలు విధిగా పర్యవేక్షణ చేయాలి.

- మస్తాన్ సాహెబ్, పీలేరు అగ్నిమాపక అధికారి

నక్కలకుంట ఆక్రమణపై సంయుక్త సర్వే





నక్కలకుంట విస్తీర్ణంపై సర్వే నిర్వహిస్తున్న ఇరిగేషన్ ఏఈ, రెవెన్యూ, సర్వే సిబ్బంది, ఆక్రమణకు గురైన కుంటప్రాంతం

మదనపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం బసినికొండ పంచాయతీలోని నక్కలకుంట ఆక్రమణపై నీటి పారుదలశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. బసినికొండ సర్వేనెంబర్-685లోని నక్కలకుంటను సరిహద్దులోని కొందరు వ్యక్తులు ఆక్రమించి లేఅవుట్ వేసి అమ్మేశారని స్థానికంగా ఉన్న వై.వెంకటరమణనాయుడు నీటిపారుదలశాఖ అధికారులు రెండుసార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఇరిగేషన్ డీఈ కె.దయరమణప్రసాద్ సర్వే చేయాలంటూ స్థానిక తహసీల్దార్ ధనంజయులుకు లేఖ రాశారు. దీంతో బుధవారం నీటి పారుదల శాఖ ఏఈ రాజేంద్రప్రసాద్, బసినికొండ వీఆర్వో విజ్ఞాన్, గ్రామ సర్వేయర్ రాందాస్ రోవర్‌తో సర్వే నిర్వహించి సరిహద్దులు గుర్తించారు. సర్వే నెంబర్-703 పార్ట్‌లో పట్టా భూమిని ఇటీవల ప్లాట్లు వేసి విక్రయించారు. ఈ ప్లాట్లకు వెనుకవైపున నక్కలకుంట విస్తరించింది. ప్రైవేటు స్థలాలకు ఆనుకుని ఉన్న నక్కలకుంట ఆక్రమణకు గురైనట్లు సర్వే అధికారులు గుర్తించారు. తూర్పు నుంచి పడమర వైపునకు రోవర్‌తో సర్వే చేసి సరిహద్దులు గుర్తించారు. ఇందులో ప్రైవేటు కంపెనీ షోరూం నిర్మాణం కొంత కుంట పోరంబోకులోకి వచ్చినట్లు గుర్తించారు. మూడు ప్లాట్లకు సంబంధిన స్థలాలు కూడా కుంటలోకి ప్రవేశించినట్లు గుర్తించారు. మదనపల్లె-పుంగనూరు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ భూమి విలువైనది కావడంతో వివాదానికి కారణమైంది. ఫిర్యాదుల నేపథ్యంలో ఇదివరకే అక్రమ నిర్మాణాల ప్రహరీలను కూల్చివేయగా, మిగిలిన వాటిపైన తాజాగా సర్వే నిర్వహించారు. అయితే నక్కలకుంట ఏ మేరకు, ఎంత విస్తీర్ణంలో ఆక్రమణకు గురైందో నిర్ణయించి తహసీల్దార్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

వేటగాళ్ల ఉచ్చుల కోసం ప్రత్యేక తనిఖీలు : సబ్ డీఎఫ్‌వో



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌డీఎఫ్‌వో శ్రీనివాసులు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె అటవీ సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు రేంజ్‌లలోని అడవుల్లో వేటగాళ్లు వేసే ఉచ్చులను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక సబ్ డీఎఫ్‌వో కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న వేటగాళ్ల ఉచ్చులో చిరుత చిక్కుకుని మృతి చెందడం దురదృష్టకర సంఘటన అన్నారు. నాలుగు రేంజ్‌ల పరిధిలో అడవి లోపల, బయట కుంటలు, వాగుల వద్ద ఉచ్చులు, వేటకు ఉపయోగించే సామగ్రి కోసం వెతుకుతున్నామన్నారు. డిసెంబరు నెలాఖరు నుంచి అడవులకు నిప్పు పెట్టే అవకాశం ఉందని గుర్తించి సబ్ డివిజన్‌లోని 50 గ్రామాల్లో 200 వరకు కళాజాతా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అడవులు తగలబెట్టడం వలన వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్నాయని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వన్యప్రాణులు ఉచ్చులో పడితే వాటిని రక్షించేందుకు తగిన పరికరాలు, వలలు, ట్రాంక్విలైజర్లను మదనపల్లెలో సిద్ధంగా ఉంచాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వన్యప్రాణులపై దాడులు చేయరాదన్నారు. పొన్నేటిపాళెం వద్ద చిరుత మృతిపై ఇంకా దర్యాప్తు చేస్తున్నామన్నారు. వన్యప్రాణుల దాడుల్లో ఆవులు, దూడలు, మేకలు మృతి చెందితే డిపార్ట్‌మెంట్ తరఫున నష్టపరిహారం ఇప్పిస్తామన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లె రేంజర్ జి.జె.ప్రసాదరావు, డీఆర్‌వో మదనమోహన్, ఎఫ్ఎస్‌వోలు పాల్గొన్నారు.

విద్యార్థినికి అసభ్యకర మెసేజ్‌లు

● ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

వీరబల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన ఓ విద్యార్థినికి అదే పాఠశాలలో పని చేసే గణిత ఉపాధ్యాయుడు పలు అసభ్యకర మెసేజ్‌లు పంపడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వీరబల్లి పోలీసులు తెలిపారు. ఈ విషయమై డీఈవో, ఎంఈవోతో పాటు వీరబల్లి పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థిని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఏఎస్ఐ గోపీ, పోలీసులు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎంను, పలువురు ఉపాధ్యాయులను విచారించారు. అనంతరం గ్రామానికి వెళ్లి విద్యార్థినితో పాటు వారి తల్లిదండ్రులను కూడా విచారించారు. ఈ మేరకు ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమై ఎంఈవో కృష్ణయ్యను వివరణ కోరగా సంఘటన జరిగిన విషయం వాస్తవమేనని, ఉన్నతాధికారులకు ఈ విషయం తెలిపామని, ఉపాధ్యాయుడిపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఉగ్రవాద దాడి హేయమైన చర్య

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో చోటు చేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కశ్మీర్ అందాలను చూసేందుకు దేశంలో పలు ప్రాంతాల నుంచి వెళ్లిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ ఈ దుశ్చర్యపై మంత్రి దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించాలన్నారు. ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం క్షమించరానిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

పార్టీల అభిప్రాయాలు కీలకం

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకమని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలో ఓటర్ల సవరణ-2025 పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, వివిధ రకాల ఫారాలు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డీఆర్‌వో మధుసూదన్‌రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో గత సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు, సంబంధిత చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు కొన్ని ప్రదేశాల్లో అవసరమని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా నూతనంగా జరిగే ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా మార్పులు, చేర్పులు చేయవచ్చని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏమైనా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, మార్పులు కావాలి అనుకుంటే దానికి ఎన్నికల సంఘం వారు అవకాశం ఇస్తారని తెలిపారు. ఈవీఎంల గోడౌన్ సందర్శనను రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశం రోజునే జరిగితే బాగుంటుందని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా కలెక్టర్ సమ్మతిస్తూ డీఆర్‌వోకు ఆదేశాలు జారీ చేయడంతో సమావేశం అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డీఆర్‌వోతో కలిసి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను సందర్శించారు. సమావేశంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజీవ్ కాలనీలో కార్డెన్ సెర్చ్



ప్రజలకు సూచనలిస్తున్న సీఐ లక్ష్మన్న

ములకలచెరువు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి సమీపంలోని రాజీవ్ కాలనీలో బుధవారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ములకలచెరువు, బి.కొత్తకోట సీఐలు లక్ష్మన్న, జీవన్ గంగాధర్‌బాబు, ములకలచెరువు, తంబళ్లపల్లె, పెద్దతిప్పసముద్రం ఎస్ఐలు నరసింహుడు, లోకేశ్‌రెడ్డి, హరిహరప్రసాద్ తమ సిబ్బందితో ప్రతి ఇంట్లో ఉదయం 5.30 గంటల సమయంలో సోదాలు చేశారు. 20 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలను సీజ్ చేశారు.

పట్టపగలే చోరీ

110 గ్రాముల బంగారం అపహరణ



బీరువాను పగులగొట్టిన దృశ్యం

రైల్వేకోడూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవరాజపురం పంచాయతీ పరిధిలోని కాపుపల్లెకు చెందిన గిద్దలూరు సుబ్రహ్మణ్యం ఇంటిలో బుధవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారు నగలతో పాటు నగదును దోచుకెళ్లారు. బాధితుడి వివరాల మేరకు... ఉదయాన్నే సుబ్రహ్మణ్యం ఆయన భార్య నాగమణిలు ఇంటికి తాళాలు వేసి వివిధ రకాల పనులకు వెళ్లిపోయారు. అనంతరం బాధితులు ఇంటికి వచ్చి బీరువాను పరిశీలించగా అందులో ఉన్న 11 తులాల బంగారం నగలు (110 గ్రాములు), రూ.10 వేలు నగదు, రెండు వెండి వస్తువులు కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. అలాగే వేలిముద్రల నిపుణులు పరిశీలించారు.

రాజంపేట మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసులు



రాజంపేటటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా జి.శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన గూడూరు, గుత్తి, పెనుగొండ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీ నేపథ్యంలో రాజంపేట కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారాలతో క్లీన్ అండ్ గ్రీన్ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు.

ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం, శాలువా కప్పి ఆహ్వానించారు.

కూలిన కల్వర్టు.. రాకపోకలకు ఇబ్బందులు



కూలిపోయిన కల్వర్టును చూస్తున్న గ్రామస్థులు

ములకలచెరువు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బురకాయలకోట నుంచి బి.కొత్తకోట మండలం గట్టుకు వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టు బుధవారం తెల్లవారు జామున ఒకపక్క కూలిపోయింది. మిగిలినది పడిపోతే 13 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. తిమ్మిరెడ్డిగారిపల్లె సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బురకాయలకోట పెద్దచెరువు నుంచి మద్దినాయనిపల్లె చెరువులోకి నీరు వెళ్లే ఏరుపై కల్వర్టు నిర్మించారు. బుధవారం హఠాత్తుగా ఈ కల్వర్టు ఓ వైపు కూలిపోయింది. ఈ మార్గంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే బస్సులు, ములకలచెరువుకు టమోటాలు తీసుకొచ్చే వాహనాలు, ఆటోలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. కూలిపోగా మిగిలిన కల్వర్టుపై రాకపోకలు కొనసాగితే అది కూడా కూలిపోవడం ఖాయం. మొత్తం కల్వర్టు కూలిపోతే ఈ మార్గంలోని 13 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి కల్వర్టు పూర్తి స్థాయిలో కూలిపోకముందే మరమ్మతులు చేయాలని కోరారు.

ఐఎస్‌వో సర్టిఫికేషన్ పనులు పరిశీలించిన డీపీవో



పనులను పరిశీలిస్తున్న డీపీవో మస్తాన్

పీలేరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పీలేరు గ్రామ పంచాయతీకి ఐఎస్‌వో సర్టిఫికేషన్ కోసం జరుగుతున్న పనులను బుధవారం డీపీవో మస్తాన్ వలీ పరిశీలించారు. ఐఎస్‌వో సర్టిఫికేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన పంచాయతీల్లో పీలేరు కూడా ఒకటి. అందు కోసం గత వారం రోజులుగా పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం వాటిని డీపీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులన్నింటినీ వీలైనంత త్వరగా పూర్తి చేసి డాక్యుమెంటేషన్ చేసి పంచాయతీరాజ్ కమిషనర్‌కు పంపాలని ఈవో గురుమోహన్‌ను ఆదేశించారు. అనంతరం రికార్డుల నిర్వహణ, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై సమీక్షించారు.

ఉగ్ర దాడి మృతులకు జనసేన సంతాపం



గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్స్‌తో ఎమ్మెల్యే శ్రీధర్

రైల్వేకోడూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జనసేన రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బుధవారం గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్స్ పట్టుకుని సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్ము కశ్మీర్ లోని బైసస్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం అమానుష చర్య అని తెలిపారు. 28 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. దేశాన్ని చీల్చేందుకు ఉగ్రవాదులు చేపట్టిన ఈ చర్యను గొంతుతో వ్యతిరేకించాలని, అమాయకుల పై జరిగిన ఉగ్రదాడి మన దేశ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. కార్యక్రమం లో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మూలపల్లెలో చిరుత సంచారం



మూలపల్లె రహదారిలో సంచరిస్తున్న చిరుత

సిద్దవటం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : సిద్దవటం మండలంలోని మూలపల్లె గ్రామ సమీపాన కడప ఫారెస్ట్ రేంజ్ పరిధి కనుమలోపల్లె బీట్‌లో చిరుతపులి, చిరుత కూనలు సంచరించాయి. మంగళవారం రాత్రి చిరుతపులి, రెండు చిరుత కూనలు మూలపల్లె-సిద్దవటం రోడ్డులో సంచరిస్తూ గ్రామ సమీపాన ఉన్న కొట్టేటి పద్మావతమ్మ మామిడి తోటలోకి వెళుతుండగా హెచ్‌పీసీఎల్ గ్యాస్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న లయన్ వాకర్‌లు బి.ఎల్లయ్య, విష్ణు మాచుపల్లె గ్రామం నుంచి బొలెరో వాహనంలో వస్తుండగా వాటిని తమ మొబైల్‌లో చిత్రీకరించారు. విషయం తెలుసుకున్న కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్, అటవీశాఖ సిబ్బంది పాదముద్రల గుర్తింపు కోసం మామిడి తోటలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో రాత్రివేళల్లో జాగ్రత్తగా ఉండాలని, గ్రామంలో చాటింపు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తామని, ద్విచక్ర వాహనంలో వెళ్లే వాహనదారులు రాత్రివేళల్లో జాగ్రత్తలు వహించి వెళ్లాలని, వేసవి కాలం దృష్ట్యా అటవీ ప్రాంతం నుంచి చిరుత పులులు తాగునీటి కోసం వచ్చి ఉంటాయని ఆయన అన్నారు. చిరుతపులి సంచారం గురించి తెలిసిన సమీప గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొన్ని రోజుల కిందట రాజశేఖర్‌యాదవ్ అనే వ్యక్తికి చెందిన మేక కనపడకపోవడంతో గ్రామం చుట్టుపక్కల గాలింపు చేపట్టగా గ్రామ సమీపాన అటవీ ప్రాంతంలో చిరుత దాడిలో మృతి చెందినట్లు గ్రామస్థులు గుర్తించారు.

ఐసీడీఎస్ 'కుక్కర్ల' అవినీతి కేసులో
దోషులుగా ఐదుగురు సీడీపీవోలు

- చర్యల కోసం ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం
- ఒక ఏసీడీపీవో విషయంలో సందిగ్ధత

కలికిరి/కడప ఎన్టీఆర్‌సర్కిల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కడప జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో జరిగిన కుక్కర్ల కొనుగోలులో జరిగిన భారీ అవినీతికి సంబంధించిన కేసులో పదేళ్ల తరువాత ఎట్టకేలకు ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. అప్పటి జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ కడప జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టరుతో సహా ఐదుగురు సీడీపీవోలను దోషులుగా నిర్ధారిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేయడం కోసం 2015లో జరిగిన కుక్కర్ల కొనుగోలు వ్యవహారంలో మొత్తం రూ.73 లక్షల 94 వేల 369 అవినీతి జరిగిందని విచారణలో తేలింది. అప్పటి కడప ఉమ్మడి జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టరుగా పనిచేసిన కె.లీలావతి ప్రధాన సూత్రధారిగా తేలింది. అయితే విచారణ జరుగుతున్న దశలోనే ఆమె నాగపూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2019 జూలై 24న మరణించింది. దీంతో ఆమె పైన కేసును ముగించారు. అయితే ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని ఆమెకు రావలసిన పరిహారాల నుంచి ఖజానాకు చెల్లించే విధంగా ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు 2015లో ప్రిస్టేజీ ప్రెజర్ కుక్కర్లను పంపిణీ చేసేందుకు ఆ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీనికి అనువుగా కడప ఎంఅండ్ఎస్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొద్దుటూరు ఎం.ఎస్.ఎంటర్‌ప్రైజెస్‌లకు ఆర్డరు పెట్టారు. కుక్కర్ల కోసం రెండు సంస్థలకు పీడీ ముందస్తుగా బిల్లులు చెల్లించేశారు. మొత్తం చెల్లింపులు పూర్తయి తొమ్మిది నెలలు గడిచినా ప్రొద్దుటూరు సంస్థ నుంచి రావలసిన కుక్కర్లు అందకపోయినా పీడీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఇక కడప సంస్థ నిబంధనల ప్రకారం ప్రిస్టేజీ బ్రాండు కుక్కర్లు సప్లై చేయకపోయినా పట్టించుకోలేదు. మరో వైపు కుక్కర్ల సరఫరా జరిగినట్లు ఆమె ధృవీకరించేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పి.నిర్మల అనే మహిళ ఏపీ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టరు, మరో విచారణాధికారి జరిపిన విచారణలో అవినీతి జరిగిన విషయం తేలింది. మొత్తం దాదాపు రూ.74 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించారు. పీడీ కె.లీలావతితో పాటు అప్పటి కడప ఐసీడీఎస్ సీడీపీవో వి.అరుణకుమారి, కమలాపురం ఏసీడీపీవో శ్రీమాతమ్మ, లక్కిరెడ్డిపల్లె సీడీపీవో రమాదేవి, రాయచోటి సీడీపీవో పి.భారతి, సిద్దవటం సీడీపీవో పి.నిర్మలను దోషులుగా తేల్చారు. ప్రస్తుతం సీడీపీవోలుగా పనిచేస్తున్న వి.అరుణకుమారి (కడప), పి.రమాదేవి (లక్కిరెడ్డిపల్లె), పి.నిర్మల (సిద్దవటం)పై చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టరును ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో ప్రెజర్ కుక్కర్ల కొనుగోలు అనంతరం మిగిలిన సొమ్మును ప్రభుత్వానికి నిర్దిష్ట సమయంలో తిరిగి చెల్లించని పి.నిర్మలపై ఉన్న మరో అభియోగంలో విడిగా మరో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే ఈ వ్యవహారంపై జరిగిన విచారణలో దోషిగా తేలిన మరో రాయచోటి ఏసీడీపీవో శ్రీమాతమ్మపై ఏ చర్య తీసుకోవాలనే విషయంలో మాత్రం ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఈ మేరకు రాష్ట్ర స్త్రీ, శిశు, ప్రత్యేక ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పుష్పగిరి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ



వల్లూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన పుష్పగిరి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను బుధవారం పుష్పగిరి వైద్యనాదేశ్వరాలయంలో ఏసీ మల్లికార్జున, చైర్మన్ సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈనెల 25 నుంచి మే 4 వరకు బ్రహ్మోత్సవాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 29న మంగళవారం చందనోత్సవం, 30న బుధవారం గరుడసేవ, మే 1న శ్రీరాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ, శ్రీకామాక్షి సమేత వైద్యనాధేశ్వర కళ్యాణ మహోత్సవం, మే 2న శుక్రవారం రథోత్సవం ఉంటుం దన్నారు. అలాగే చివరి రోజు 4న ఆదివారం చక్రస్నానం, పుష్పయాగం ఉంటుందని తెలిపారు. 30న ఓల్డ్ కేటగిరి ఎడ్లతో బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, ఎస్ఐ పెద్ద ఓబన్న, ఆధ్యాత్మికవేత్త రామచంద్రారెడ్డి, ఆదినిమ్మాయపల్లె మాజీ ఉప సర్పంచ్ రమణారెడ్డి, క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

దువ్వూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): దొంగతనాల నియంత్రణకు రోడ్డుమీద అంగళ్లు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఎస్ఐ వినోద్‌కుమార్ సూచించారు. దువ్వూరు గ్రామ పరిధిలోని రహదారిలో అంగళ్ల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. దొంగతనాలను అరికట్టాలంటే సీసీ కెమెరాలు ప్రముఖపాత్ర వహిస్తాయని, ముందుగానే జాగ్రత్తగా ఉంటే ఎంతో మేలు కలుగుతుందన్నారు.

ఉద్యోగులపై దాడులు సహించం : ఆర్డీవో



వీఆర్‌వోను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో

గాలివీడు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు సహించబోమని ఆర్డీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. పందికుంట వీఆర్వో జయన్నపై దాడికి నిరసనగా బుధవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట సిబ్బంది నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం చేపట్టగా వారికి ఆర్డీవో సంఘీభావం తెలిపారు. అనంతరం దాడి జరిగిన తీరు, దాడికి గల కారణాలను ఆయన బాధిత వీఆర్‌వో జయన్నను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న వీఆర్‌వోపై దాడికి తెగబడ్డ వెటర్నరీ అసిస్టెంట్ హేమసుందర్‌రెడ్డి, ఆయన తండ్రి రామచంద్రారెడ్డిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్కడే ఉన్న తహసీల్దార్ భాగ్యలత ఎస్ఐ రామకృష్ణను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ బాలాజీ, మండల సర్వేయర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా భవానీశంకర్ విగ్రహప్రతిష్ఠ

సిద్దవటం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతిలో వెలసిన భవానీశంకర్ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం ప్రత్యేక పూజలు, అనంతరం స్వాముల వారి విశిష్టత వివరించారు. అనంతరం రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, జనసేనపార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారికృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

30న క్రికెట్ టోర్నమెంట్

సుండుపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో స్వర్గీయ మిన్నమరెడ్డి శివారెడ్డి జ్ఞాపకార్థం ఈ నెల 30న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జయరామ్, వెంకటేష్‌లు బుధవారం తెలిపారు. ఈ నెల 27వ తేదీలోపు ఆసక్తి గల క్రీడాకారులు తమ టీంల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 93987 01466 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 30న మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని తెలిపారు.

ఉగ్రమూకల దాడి పిరికిపంద చర్య

రాయచోటిటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూకశ్మీర్‌లో చోటు చేసుకున్న ఉగ్రవాద దాడి పిరికిపంద చర్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

పది ఫలితాల్లో గురుకుల విద్యాపీఠ్ ప్రభంజనం



టాపర్స్‌ను అభినందిస్తున్న గురుకుల్ పాఠశాల డైరెక్టర్ ఏ.వీరకుమారి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కడప నగరం గురుకుల్ విద్యాపీఠ్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్.చంద్రకళ 595, హలీమా ఫాతిమ 594, ఎ.మనోగ్న 590, ఎ.దీపికారెడ్డి 590, ఇ.నేహారెడ్డి 588, సుభాన్‌బీ 587, ఖ్యాతి శ్రీస్వాతి మైత్రి 584, వెంకటసాయి 584 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఏ.వీరకుమారి, సీఈవో ఏఎల్ వివేకానంద, బి.పల్లవి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు.

ప్రతిభ చాటిన బాల వికాస్ విద్యార్థులు



కడప ఎర్రముక్కపల్లె బాలవికాస్ హైస్కూల్లో విద్యార్థులు పది పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ సాధించారని పాఠశాల డైరెక్టర్ గంగయ్య, కరస్పాండెంట్ తెలిపారు. ఎస్.గౌసియ 594, ఎం.వీణ సహన 593, ఆర్.రిహానహర్షా, టి.ప్రదీప్ కుమార్, కె.సుదీప్తి, ఈ.లాస్య వీరు నలుగురు 592, ఎన్.గీతక 591 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు.

పవన్ విద్యార్థుల ప్రభంజనం



ఎం.స్రవంతి, టి.స్నేహలత, ఎస్.మల్లిక్ బాషా

కడపలో నగరంలోని అక్కాయపల్లె పవన్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ లెక్కల జోగి రామిరెడ్డి తెలిపారు. ఎం.స్రవంతి 596 మార్కులతో టాపర్‌గా నిలిచారన్నారు. టి.స్నేహలత 594, ఎస్.మల్లిక్ బాషా 588 మార్కులు సాధించారన్నారు. పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

సత్తా చాటిన సాయిబాబా విద్యార్థులు



స్కూల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థి, విద్యార్థినులను అభినందిస్తున్న పాఠశాల వైస్ చైర్మన్ సాయసుధీర్‌కుమార్‌రెడ్డి

కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ సమీపంలోని సాయిబాబా హైస్కూలు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల వైస్ చైర్మన్ ఎంవీ సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కె.ధనుంజయ ఆచారి 595 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. గరుణ రిషిత 586, షేక్ ఫరహాన 586, నికిత 585, 500 మార్కులకు పైగా 29 మంది, 500పైగా 80 మంది మార్కులు సాధించినట్లు తెలిపారు.

వేంపల్లె చైతన్య విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న వేంపల్లె చైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

వేంపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వేంపల్లె చైతన్య హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆ పాఠశాలలో చదివిన సాయినాథ్ పాఠశాలలో 597 మార్కులు సాధించి సత్తా చాటారు. అలాగే గురుభావన 595 మార్కులు, బీవీ ఉదయ్‌అర్జున్, ఎం.శరత్ శివలు 592 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డిలు అభినందించి మిఠాయిలను తినిపించారు. 97 మార్కులతో ప్రతిభ చూపిన సాయినాథ్ ఏరోనాటికల్ ఇంజనీర్ కావడమే లక్ష్యమని తెలిపారు.

ఉచిత డీఎస్సీ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

చెన్నూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే డీఎస్సీ ఉచిత కోచింగ్‌ను అభ్యర్థులు వినియోగించుకోవాలని ఎంఈవో-1గంగిరెడ్డి, ఎంఈవో-2 సునీత, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజాలు తెలిపారు. మండల విద్యాకేంద్రంలో బుధవారం ఉచిత కోచింగ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీని బోధించడంలో సుదీర్ఘ అనుభవం ఉన్న తెలుగు రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయులతో ఈ కోచింగ్ ఏర్పాటు చేశాన్నారు. ఉపాధ్యాయ పోస్టులు సాధించాలన్న తపన ఉన్న అభ్యర్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ పొందుతున్నారని.. ఆ అవసరం లేకుండానే యూటీఎఫ్ భవన్‌లో ఈ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9440384701, 9885125056 నెంబర్లను సంప్రదించి తమ పేర్లు రిజిస్టరు చేసుకోవాలని కోరారు.

26న బీచ్ కబడ్డీ క్రీడాకారుల ఎంపికలు

కడప స్పోర్ట్స్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): యోగి వేమన యూనివర్సిటీ క్రీడా మైదానంలో ఈనెల 26వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు బీచ్ కబడ్డీ పురుషుల, మహిళల క్రీడాకారుల ఉమ్మడి కడప జిల్లా ఎంపికల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరచి ఎంపికై వారు కాకినాడలో మే 2, 3, 4, తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కడప, అన్నమయ్య జిల్లాలలో గల బీచ్ కబడ్డీ క్రీడాకారులు తప్పక హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 9949304160, 9133480661 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ వర్కింగ్ సెక్రటరీ టి.శ్రీవాణి, ట్రెజరర్ సి.కొండయ్య పాల్గొన్నారు.

పరీక్షలకు శనగ విత్తనాల సేకరణ

ప్రొద్దుటూరు రూరల్ , ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): స్కోప్ సర్టిఫికెట్ల జారీ నిమిత్తం సేకరించిన శనగ విత్తనాలను ల్యాబ్‌కు పంపి వాటిల్లో ఎలాంటి రసాయనాలు లేవని ధ్రువీకరించిన తర్వాత రైతులకు స్కోప్ సర్టిఫికెట్ జారీ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ ఏడీఏ సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథార్టీ జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆకుల వంశీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ ద్వారా రిజిస్టర్ అయిన శనగ పంటకు సంబంధించిన ఇండ్‌గ్యాప్ పొలంబడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాల సేకరణను చేపట్టారు. ఏవో శివశంకర్ మాట్లాడుతూ రైతులు స్కోప్ సర్టిఫికెట్ పొందిన తర్వాత తమ ఉత్పత్తులకు అధిక ధర లభించే మార్కెటింగ్ అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రింటర్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, ప్రొద్దుటూరు ఎఫ్‌బీవో సీఈవో పవన్‌కుమార్, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

100 మూటల రేషన్ బియ్యం సీజ్

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): అక్రమంగా స్టాక్ ఉంచిన 100 మూటల రేషన్ బియ్యాన్ని సీఎస్‌డీటీ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. పేర్లశివారెడ్డి వీధిలోని ఓ ఇంట్లో నిల్వ ఉంచిన బియ్యాన్ని మంగళవారం రాత్రి అధికారులు సీజ్ చేశారు. అయితే పూర్తి సమాచారం తెలియక పోవడంతో బుధవారం విచారించారు. మైదుకూరుకు చెందిన కొత్తపల్లె వీరకుమార్ ఈ బియ్యాన్ని స్టాక్ ఉంచినట్లు తెలియడంతో అతనిపై కేసు నమోదు చేసి, బియ్యాన్ని గోడౌన్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. కాగా, రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఎర్రగుంట్ల అడ్డాగా మారి పోయిందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

డబ్బులు తీసుకొని మోసం... కేసు నమోదు

కొండాపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకయ్యకాలువ గ్రామానికి చెందిన అభ్యుదయ హ్యూమన్‌రైట్స్ నాయకురాలు రామంజనమ్మ డబ్బులు తీసుకొని మోసం చేశారని కొండాపురం గ్రామానికి చెందిన ట్రైబల్ ఫెడరేషన్ నాయకురాలు డేరాజ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టుచీరలు తక్కువ ధరకు ఇప్పిస్తానని 8నెలల కిందట రెండు విడతలగా రూ.లక్ష తీసుకున్నట్లు జ్యోతి తెలిపారు. చీరలు ఇప్పించకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా రామాంజనమ్మ, ఆమె కుమారుడు అరుణ్‌కు మార్ తమ మీదనే లేనిపోని ఆరోపణలు చేస్తూ ఎదురు దాడికి దిగుతున్నారని జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసిం ది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

అత్యాచారం, హత్య కేసులో జీవిత ఖైదు



జీవిత ఖైదు శిక్ష పడ్డ నరసింహులు

కడప రూరల్/ సిద్దవటం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం పీఎస్ పరిధిలో 2022 సంవత్సరంలో మతిస్థిమితం లేని ఓ మహిళపై అత్యాచారం చేసి.. ఆపై హత్యకు పాల్పడిన కేసులో నరసింహులు (50) అనే నిందితుడికి జీవితఖైదు శిక్షతో పాటు రూ.1,00,000లను జరిమానా విధిస్తూ కడప 7వ అదనపు జిల్లా కోర్టు జడ్జి జీఎస్ రమేష్‌కుమార్ తీర్పును వెలువరించారు. కడప నగరం చలమారెడ్డిపల్లె లోని సాయినగర్‌కు చెందిన కిన్నెర ఉమామహేశ్వరి మతిస్థిమితం సరిగాలేక మాచుపల్లె గ్రామంలోని ఎల్లమ్మ గుడి ముందు పడుకొని ఉండగా.. పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన భిక్షాటన చేసుకుంటున్న నరసింహులు ఆమెను కత్తితో గాయపరిచి బలవంతంగా శారీరకంగా అనుభవించి హత్య చేశాడు. ఈమేరకు సిద్దవటం పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి.. సాక్షులను సకాలలో కోర్టు ఎదుట హాజరు పరచా రు. ఈమేరకు అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యాస్మిన్ కోర్టులో సాక్షధారాలతో వాదనలు వినిపించి నేరం రుజువుచేయడంతో జడ్జి పై తీర్పును వెలువరించారు. నేరస్థుడికి శిక్షణ పడేలా సాక్ష్యాధారాలతో నేర నిరూపణలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

కడప ఓంశాంతినగర్‌లో చోరీ

- 9 తులాల బంగారు నగలు అపహరణ

కడప క్రైం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ఓంశాంతినగర్‌లోని న్యాయవాది ఇంట్లో దొంగలు పడి బంగారు నగలు దోచుకెళ్లారు. చిన్నచౌకు సీఐ ఓబులేసు, ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్ఐ వివరాల మేరకు... ఓంశాంతినగర్‌లో నివాసం ఉంటున్న నీలిమ కడప జిల్లా కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తోంది. రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగిలిపోయి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న తొమ్మిది తులాల బంగారు నగలను అపహరించినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. క్లూస్ టీంతో దొంగల వేలిముద్రలు సేకరించినట్లు తెలిపారు. అలాగే పక్కీరుపల్లెలో నివాసం ఉంటున్న హరినాధరెడ్డి ఉదయం భార్యతో కలిసి పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఈ లోపు బీరువాలో ఉన్న 9 తులాల బంగారు నగలు అపహరించినట్లు ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

10 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

జమ్మలమడుగు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులోని కోవెలకుంట్ల రోడ్డులో బుధవారం సాయంత్రం పది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. రాబడిన సమాచారం మేరకు అర్బన్ సీఐతోపాటు ఎస్ఐ రామకృష్ణ, వారి సిబ్బంది జూద గృహం వద్దకు వెళ్లి పది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.27 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సెలింగ్

కడప క్రైం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున జిల్లా వ్యాప్తంగా పలు పోలీసుస్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించా రు. తనిఖీల్లో రికార్డులు లేని 57 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, వాహనం స్వాధీనం చేసుకున్నారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్తులు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి అనుమానితుల సమాచారాన్ని డయల్ 100 ద్వారా పోలీసు శాఖకు అందించాలని సూచించారు.

ప్రజలకు బాధ్యతగా సేవలందించాలి : ఎమ్మెల్యే వరద



మండల సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరద

రాజుపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ సభాభవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా, రేషన్ తదితరవాటిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సమావేశానికి అన్నిశాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. హాజరు కాని అధికారుల బాధ్యతారాహిత్యం ఇట్టే తెలుస్తోందని, వారిపై కలెక్టరు ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి పథకం కింద గ్రామాల్లో రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలని సూచించారు. రాజుపాలెంను కరువు మండలంగా ప్రకటించాలని, ఎక్కువశాతం మెట్టపొలంలో పంటలు నష్టపోయినట్లు ఎంపీటీసీలు, సర్పంచ్ కోరారు, దీనిపై తీర్మానం చేసి లెటరు ఇస్తే. కలెక్టరుకు అందించి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

సమావేశంలో ఎంపీపీ నారాయణరెడ్డి. జడ్పీటీసీ అంజనీకుమారి, ఎంపీడీవో వెంకట రమణారెడ్డి, తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

● ప్రైవేటుకు దీటుగా పదో తరగతి పరీక్ష ఫలితాలు ● బాలికలదే హవా..

పీలేరు రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి); పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించి భేష్ అనిపించారు. పీలేరు మండలంలోని 15 ప్రభుత్వ, నాలుగు గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు, పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారు. పీలేరు మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని జీ. అక్షయ 590 మార్కులు, పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. భానుశేఖర్‌రెడ్డి 581, పరిషత్ కోటపల్లె బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కే. గాయత్రి 579 , జంగంపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్. మమత 577 మార్కులు సాధించారు.

మదనపల్లె అర్బన్: స్థానిక రామిరెడ్డి లేవుట్‌లోని వివేకానంద మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని పి. ధనుశ్రీ 591, కె. తేజ శ్రీ 587, పి.లహరి 584 మార్కులు సాధించారని హెచ్‌ఎం రాజేంద్రబాబు తెలిపారు. వీవర్స్ కుటుంబానికి చెందిన కార్తీక్ 582, అతనిచెల్లెలు కీర్తన 573 మార్కులు సాధించారన్నారు. నీరుగట్టువారిపల్లె మాయ బజార్‌లోని వివేకానంద మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి హర్షవర్ధన్ 575, కృతికా 573, మార్కులు సాధించారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలలో 125 మంది విద్యా ర్థినులు పరీక్షలు రాయగా 90మంది ఉత్తీర్ణత సాధించారని హెచ్‌ఎం జనార్దన్‌రెడ్డి అన్నారు. జడ్పీ హైస్కూల్‌లో శ్రావణి 580 మార్కులు, తేజాకిరణ్ 578 మార్కులు, జహీర్‌ఖాన్ 577 మార్కులు, రిహీత్‌కుమార్ 575 మార్కులు సా.ధించారని ఆ పాఠశాల హెచ్‌ఎం సుబ్బారెడ్డి తెలి పారు.

గుర్రంకొండ: గుర్రంకొండ ఏపీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు పది పరీక్షలో ప్రతిభ చాటారు. ఈ పాఠశాల నందు 35 మంది పరీక్షలు రాయగా 32 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో పాఠశాలకు చెందిన టి.ఉమా 571 మార్కులుసాధించింది. గుర్రంకొండ జడ్పీ తెలుగు హైస్కూల్‌లో 106 మందికి గానూ 43 మంది ఉత్తీర్ణత సాధించగా పాఠశాలకు చెందిన ఆఫ్రీనా 571 మార్కులు సాధించింది. గుర్రంకొండ ఉర్దూ హైస్కూల్‌లో 78 మంది గానూ 26 మంది ఉత్తీర్ణత సాధించారు. తరిగొండ హైస్కూల్‌లో 61 మందికి గానూ 29 మంది, చెర్లోపల్లె హైస్కూల్‌లో 27 మందికి 16 మంది, మర్రిపాడు హైస్కూల్‌లో 26 మందికి గానూ 17 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో సురేంద్రబాబు తెలిపారు.

వాల్మీకిపురం: మండలంలో 529మంది పరీక్షలకు హాజరు కాగా 386 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవోలు వెంకటరత్నం, వెంకట లక్ష్మి తెలిపారు. స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో లోకిత 571, గౌషియా 570 సాధించారు.

రామసముద్రం: మండలంలోని చెంబకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కీర్తన 590మార్కులు, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని మేఘన 573, మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థిని నందిని 567 మార్కులు సాధించగా మండలంలోని అరికెల జడ్పీ హైస్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలవగా 94శాతంతో ఏపీ మోడల్ స్కూల్ రెండవ స్థానం, 91 శాతంతో కేజీబీవీ స్కూల్ మూడవ స్థానంలో నిలిచింది. చెంబకూరు జడ్పీ హై స్కూల్ విద్యార్థిని కీర్తన 590 మార్కులు సాధించడం ప ట్ల ఎంఈవో హేమలత, చెంబకూరు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం విష్ణు ప్రియ, ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు. ఆ విద్యార్థినిని అభినందించారు.

పీలేరు: పీలేరు ఆయిల్ సీడ్స్‌లోని బాలి కల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి పి.సూర్య నందిని, కె.పూజశ్రీ 576, ఎన్.ఆర్తి 566, వి.చరిత 562 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.లోకేశ్వరి తెలిపారు. కేవీపల్లె మండలం గ్యారంపల్లెలోని జడ్పీ ఉన్నత పాఠశాలవిద్యార్థి సి.జీవన్ చందు 580 మార్కులు సాధించింది

బి.కొత్తకోట: మండలంలో 71శాతం ఉత్తీర్నత సాధించినట్లు ఎంఈవో రెడ్డిశేఖర్ తెలిపారు. జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థిని కె.రోషిత 577, బడికాయలపల్లె జడ్పీహైస్కూల్ విద్యార్థిని పి.వల్లవి 571 మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా 814 మంది పరీక్షలకు హాజరవగా వారిలో 579 మంది పాస్ అయ్యారు. ఎంఈవో2 భీమేశ్వరాచారి,హెచ్‌ఎంలు, ఎస్వో విశ్వలత అభినందించారు.

పెద్దమండ్యం: మోడల్ స్కూల్ విద్యార్థి ఎస్ ఇర్ఫాన్ 571 మార్కులు సాధించాడని ప్రిన్సిపాల్ రామాంజులునాయక్ తెలిపారు.

కలకడ: బాలికల గురుకుల విద్యార్థినులు ప్రక్ష 582 , నిరోష 574 మా ర్కులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సుమిత్ర తెలిపారు.

నిమ్మనపల్లి: మండల కేంద్రంలోని తెలు గు పాఠశాల విద్యార్థిని స్నేహ 573, వాసవి 571 మార్కులు సాధించారు

కలికిరి: మండలంలోని గడి గ్రామంలోని జడ్పీ ఉర్దూ హైస్కూల్ ఎస్‌ఎస్‌సీలో వంద శాతం ఫలితాలు సాధించింది. కలికిరి బాలికోన్నత పాఠశాల విద్యార్థిని జెన్నిఫర్ సలోని 578 మార్కులు సాధించిందని ఎంఈవో వివరించారు.

పెద్దతిప్పసముద్రం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థిని మాదవి 574, కందుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి శివప్రసాద్ 573 మార్కులు సాధించారు.


జి. అక్షయ(590) పీలేరు


ప్రక్ష (582) కలకడ


భానుశేఖర్‌రెడ్డి(581) పీలేరు


శ్రావణి (580) మదనపల్లె


కె.రోషిత (577) బి.కొత్తకోట


సూర్యనందిని(576) పీలేరు


కె.పూజశ్రీ(576) పీలేరు


హర్షవర్ధన్ (575) మదనపల్లె

శారదా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ములకలచెరువు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. స్థానిక శారదా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థి అజయ్ కుమార్ నాయక్ మదనపల్లె డివిజన్ స్థాయిలో అత్యధికంగా 592 మార్కులు సాధించాడు. అలాగే విద్యార్థి రాళ్ళపల్లె సమీర 591 మార్కులు సాధించింది. ములకలచెరువు జడ్పీ హైస్కూల్ విద్యార్థి 577, సోంపల్లె జడ్పీ హైస్కూల్ విద్యార్థి నౌషాద్ 572, మోడల్ స్కూల్ విద్యార్థి ఉస్మో అంజుమ్ 561 మార్కులు సాధించారు.



అజయ్‌కుమార్‌నాయక్ 592
సమీర 591

పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య

మదనపల్లె, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పహల్గామ్ ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య అని హజ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్‌ఖాన్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ చర్య మానవత్వానికి మచ్చ అని తెలిపారు. మతం ముసుగులో ఉన్మాదంతో దేశంలో అలజడి సృష్టించడమే వీరి లక్ష్యమన్నారు. ఈ సంఘటనపై జనసేన రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామ్‌దాస్‌చౌదరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక కమ్మవీధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఉగ్ర ఘటనలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని, దేశం మొత్తం ఏకతాటిపైకి వచ్చి ఉగ్రమూకలను వెళ్లగొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ జెండాను అవనతం చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు జంగాల శివరామ్, సనావుల్లా, గ్రానైట్ బాబు, గడ్డం లక్ష్మీపతి, కోళ్ల నాగవేణి, పద్మావతి, జనార్దన్, నాగరాజు, ఆదినారాయణ, దేవరాజు పాల్గొన్నారు. జనసేన నియోజకవర్గ నాయకుడు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జెండాను అవనతం చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కాశ్మీర్‌తో ఉగ్రదాడిని ఖండిస్తూ పార్టీ మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించిందన్నారు.ఎట్టణ జనసేన అధ్యక్షుడు జగదీష్‌బాబు, లీలాకర్‌కుమార్, టీడీపీ నాయకుడు వినోద్‌కుమార్, నవాజ్, హర్ష, యాసిన్, పునీత్, సోను పాల్గొన్నారు. ఉగ్రదాడి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఉగ్రదాడులకు వ్యతిరేకంగా జనసేన రాయలసీమ రీజనల్ కో-ఆర్డినేటర్ దారం అనిత ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని అవనతం చేశారు. సాయంత్రం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అశ్వత్, కుప్పాల శంకర్, పూల ప్రసాద్, సుబ్బరాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్ : పర్యాటకులపై ఉగ్రవాద దాడిని ఐఎఫ్‌టీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి సాంబశివ, సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు రెడ్డిసాహెబ్, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా ఓ ప్రకటనలో ఖండించారు. పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు.

పీలేరు రూరల్: కాశ్మీరు లోయలో పర్యాటకులను కాల్చి చంపిన ఘటనపై బుధవారం పీలేరులోని నాలుగు రోడ్ల కూడలిలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఉగ్రమూకలను కూకటి వేళ్లతో పెకలించాలని డిమాండ్ చేశారు. పర్యాటకులపై కాల్పులు జరపడం అటవిక చర్యగా అభివర్ణించారు. ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా అణచివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమాయకులను పొట్టనపెట్టుకున్న ముష్కరలను విడిచిపెట్టరాదని కోరారు. దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల ఆత్మశాంతి కోసం మౌనం పాటించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ డాక్టర్ ఎస్. హబీబ్‌బాషా, చక్రధర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన టూరిస్టుల దారుణ ఘటనను ఖండిస్తూ బుధవారం రాత్రి వాల్మీకిపురంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక పాతబస్టాండ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట నిలబడి మృతులకు నివాళులర్పించారు.


మదనపల్లెలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న జనసేన నేతలు రాందాస్ చౌదరి, కంచర్ల శ్రీనివాస నాయుడు


పీలేరులో..

శక్తి యాప్‌తో మహిళలకు భద్రత

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): శక్తి యాప్ ద్వారా మహిళలకు భద్రత లభిస్తుందని మదనపల్లె డీఎస్పీ మహీంద్ర తెలిపారు. బుధవారం స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో శక్తి టీమ్ విధులు, మహిళల రక్షణపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్‌బాబు ఎన్‌ఎస్ ఎస్ అధికారి అరుణ్‌కుమార్, నళిని, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పీలేరులో ఉచిత ఖత్నా

పీలేరు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఈ నెల 25వ తేదీన(శుక్రవారం) పీలేరులోని అక్సా మసీదులో ఉచిత ఖత్నా(సున్నీ) కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆతిఖా షఫీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకో వాలనివిజ్ఞప్తి చేశారు.

దళితులను బహిష్కరించినవారిపై కేసులు నమోదు చేయాలి

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): దళితులకు అన్యాయం జరగకుండా అడ్డుకుంటానని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ తన నియోజకవర్గంలో దళితులను గ్రామ బహిష్కరణ చేసినా స్పందించకపోవడం శోచనీయమని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం అన్నారు. బుధవారం స్థానిక మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల గ్రామ బహిష్కరణ. రాజంపేటలో మాదిగలపై జరిగిన సంఘటనలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

పీలేరు రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి); పీలేరు పట్టణంలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సర్పంచ్ ఎస్. హబీబ్‌బాషా, ఈఓ గురుమోహన్ తెలిపారు. బుదవారం పీలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటిని వృధా చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రధాన వీధులతోపాటు శివారు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని చెప్పారు. పలువురు వార్డు సభ్యులు తమ ఏరియాలలో వీధి దీపాలు, మురుగు నీటి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు.

పక్కాగృహాల నిర్మాణాలను పూర్తి చేయాలి

ములకలచెరువు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో హరినారాయణ ఆదేశించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం హౌసింగ్ అధికారు లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ లబ్ధిదారులకు అదనపు ఆర్థికసాయంపై అవగాహన కల్పించాలన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిం చాలన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో బుధవారం ఆరుగు ఆత్మహత్యాయత్నం చేశారు. తంబళ్లపల్లెకు చెందిన బాబా (34) కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగులమందు తాగాడు. మదనపల్లె పట్టణం, బీకేపల్లె బాబుకాలనీకి చెందిన కేశవ భార్య సునీత (21) భర్తతో గొడవ పడి పురుగుల మందుతాగింది. మదనపల్లె మండలం ఆవులపల్లెకు చెందిన ప్రభాకర్ భార్య చైత్ర (25) కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు యత్నించింది. రామసముద్రం మండలానికి చెందిన 15 ఏళ్ల యువతి, కురబలకోట మండలం, బీసీ కాలనీ కెందిన 16 ఏళ్ల విద్యార్థి, కురబకోట మండలం ఎగువవారిపల్లెకు చెందిన గిరి(18) పది పరీక్షల్లో ఫెయిల్ అయ్యారని ఆత్మహత్యాయత్నం చేశారు.

ఖాతాదారుల సహకారం ముఖ్యం

కలకడ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి):బ్యాంకుల అభివృద్ధికి ఖాతాదారుల సహకారం చాలా ముఖ్యమని ఎస్బీబీ జీఎం ప్రభాహరన్ అన్నారు. స్థానిక గుర్రంకొండ రోడ్డులోని కలకడ శాఖ కార్యాలయ నూతన భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా చిత్తూరు, కృష్ణా జిల్లాలో 246 శాఖల ద్వారా సేవలందిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఎం శంకర్‌ప్రసాద్, మేనేజర్లు తేజస్వి, శివరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

కలకడ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి):కోన క్లస్టర్ హెచ్‌ఎంగా పని చేస్తూ ఈ నెల 30న పదవీ విరమణ పొందనున్న చెంగల్ రాయులును ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డినాగయ్య, రమణయ్య, ఆంజినేయులు, చెన్నరాయులు, ఉమామహేశ్వరరావు, కృష్ణారెడ్డి, రాజేష్, ఉమాదేవి, శోభ, రెడ్డెప్పరెడ్డిలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం కూటమితోనే సాధ్యం

వాల్మీకిపురం, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మార్కెట్ చైర్మన్ చంద్రమౌళి, నాయకులు రాజేంద్రాచారి, పీవీ నారాయణ, గాంధీపేట రమణ, శేషాద్రిరెడ్డి, మురళి, పార్టీ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్‌బాషా, డిష్ బ్రదర్స్ దామోదర్‌రెడ్డి, బొక్కసం బ్రదర్స్ కువైట్ బాబు, సయ్యద్‌బాషా పాల్గొన్నారు.

తంబళ్లపల్లి ఏఈగా సురేంద్ర

తంబళ్లపల్లి ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి) తంబళ్లపల్లి మండల విద్యుత్‌శాఖ ఏఈ గా సురేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఏఈ బదిలీపై వెళ్లడంతో సబ్ ఇంజనీరు శేషు ఇన్‌చార్జ్ విధులు నిర్వర్తిస్తున్నారు.